PRAMUKHANDHRA

23rd Year of Publication

We carry the news and views of Telugus

# ప్రముఖాంధ్ర


సంపాదకుడు
గోటేటి శ్రీ రామారావు

₹15

జూన్ 2017



THE ONE AND ONLY TELUGU MAGAZINE CIRCULATED IN USA, UK, CANADA, GERMANY, AUSTRALIA, MAURITIUS, SOUTH AFRICA, UAE, KUWAIT, SINGAPORE, MALAYSIA & ALL OVER INDIA



అతులిత పుష్ప పల్లవ ఫలాన్విత
భూరుహ భూరివల్లరీ
- మన మాతృభాష ఔన్నత్యం అభివ్యక్తీకరించడం,
ప్రతి ఉషస్సున లేవగానే
పాఠకులపై భారం వేయరాదని,
ఆరాధించడమనే తపనం, తపస్సు!
అర్థ, వృద్ధ భారాన్ని మోస్తూనే
అతి
270 నెలలుగా
270 సంచికలను
శ్రీ వేంకటేశ చరణౌ చరణం ప్రపద్యే
ప్రముఖాంధ్ర
- వెలువరించ కలిగిదందంటే ఏడుకొండల ఱేడు కృప! వాగ్దేవి యిచ్చిన శక్తి!
'ప్రముఖాంధ్ర' వెబ్ ఎడిషన్ చూచినవారు
పాత పత్రికలను చూచినవారూ 'ప్రముఖాంధ్ర' కోరుతున్నారు.
కోరినవారందరికీ పంపాలనే ఉన్నది.
ధనసంపత్తి కలవారూ, మన సంపత్తి కలవారూ
ప్రముఖాంధ్ర నిధికి యధోచితంగా సహకరించండి.
రు.10000లు మించి పంపించిన ప్రదాతల పేర్లను
వారి ఫోటోలతో ప్రచురిస్తాం.
(ఉడతా భక్తిగా చిన్న విరాళములనూ పంపవచ్చు)
గోటేటి శ్రీరామారావు
స్థాపక సంపాదకుడు
చిరునామా:
16 (64), Thambiah Reddy Road, West Mambalam, Chennai - 600 033.
Phone : 91-44-24742091, 91-44-23716322, 91-44-24894145 - Tele Fax : 91-44-23716322
www.pramukhandhra.org/E.mail : pramukhandhra95@gmail.com




# ప్రముఖాంధ్ర

## ప్రపంచ తెలుగుల మానస పత్రిక

జూన్ 2017

సంపుటి : 23 **269** సంచిక : 6




# సృష్టిపై దృష్టిని పెట్టాలి! పరస్పర ప్రేమభావనం కలగాలి!

సృష్టిలో మానవజన్మ ఎంతో ఉత్కృష్టమైన దంటారు. కొందరు మానవ జన్మే క్లిష్టమైనదంటారు. ఈ రెండు విరుద్ధార్థమును విశ్లేషించే విశేషణాలు. ఈ రెండూ ఉండని మనిషి ఉండడు.

ఉండకపోవడానికి ప్రబల కారణం – అవి పుట్టుకతోనే మమేకమై ఉంటాయ్. వాటి సంఖ్య పదకొండు అంటారు. ఆ పదకొండూ మనిషిలో తొణుకు లేకుండా ఉంటాయ్.

అవి (1) వినికిడి నిచ్చే చెవి, (2) స్పర్శ నిచ్చే చర్మము (3) చూచే కన్నులు (4) రుచిని తెలిపే నాలుక (5) వాసనలు బట్టే ముక్కు. ఈ ఐదింటిని పంచేంద్రియాలైన జ్ఞానేంద్రియాలు. ఈ జ్ఞానానేంద్రియాలు కర్మేణ పనులు చేయడానికి (1) చేతులు, (2) కాళ్ళు (3) వాక్కుని చేసే నోరు. ఇవన్నీ దిగుమతి చేసుకునే ఇంపోర్టెడ్ ఉపకరణములు. ఈ ఐదిటినీ ఏ రోజుకారోజు, ఏ పూటకాపూట బయటకు పంపడానికి (1) పాయు (మలద్వారం) 9 ఉపస్థ (మూత్రద్వారము)లు ఉన్నాయ్. పై పదింటినీ నేతృత్వం చేసే (దర్శకత్వం) ప్రధానేంద్రియంగా మనస్సు ఉంటుంది. దాన్ని ఆంగ్ల సాహితీకారులు మైండు అన్నారు. మైండుకు బైండు (స్వాధీనం) కానిదేదీ ఉండదు. దానికి ఏ జాలీ (సంతోషం) ఉండదు. ఏ ధూళీ అంటదు.

పువ్వులాంటి మెత్తది మనసు, మృదువైనది, జీవం కలిగినది జీవంతోబాటు మనుగడ ఉన్నది. కానీ అవేవీ మాట్లాడవు. మాట్లాడనందున, మౌనంగా ఉంటాయనుకోరాదు. జగతికీ, జగతి ప్రగతికీ అవి ప్రాణాధారమైనవి. సర్వమూ ప్రాణార్పణం చేసే స్థిర జీవులు! గొడ్డళ్లతో నరికిన గుద్దెళ్లతో పెరికివేసినా, మనిషి మనుగడకే ప్రాణాలర్పితం చేసుకుంటున్నాయ్. మానవ మను గడకు దోహదమవుతున్నాయ్. ఇంతచేసినా మానవుడు కృతజ్ఞత చూపకపోగా కృతఘ్నుడౌతున్నాడు. సృష్టి సంహారకు డౌతున్నాడు.

మానవునిలోని కృతఘ్నుతా భావం పోయే వరకూ ఏ ప్రాణీ మనుగడ సాగించలేదు; మనుగడకు దోహదకారి కాలేదు. విశ్వామిత్రుని త్రిశంకు స్వర్గంలా, భూమ్యాకాశముల పొత్తు కొనసాగించనీయదు. శ్రీకృష్ణ నిర్యాణం (అవతార ముగింపు అనడం సబబేమో) తరువాత, కలి అవతరించిన తీరు, స్వభావ ప్రభావంతో మనిషిలో అంకురించిన స్వార్థం, పరమార్థం లేకుండా చేసింది. నాస్తికత్వానికి నానుడి పలుకుతుంది. మనుజుల మనస్సుల్లో పరస్పరమూ ప్రేమించుకొనే పరమార్థ భావం కల్పించదు. తస్మాత్ జాగ్రత్త. పరస్పర ప్రేమభావ సిద్ధి కోసం సృష్టిపై సంకలనా దృష్టి పెట్టాలి.



బుధజన విధేయుడు

– గోటేటి శ్రీరామారావు


Editor : **GOTETI SRI RAMA RAO**, Printed, Published & Owned by **G.V.RAO**, Associate Editor at **GOTETI GRAPHICS**, 16 (64), Thambiah Reddy Road, West Mambalam, Chennai - 33.
Phone : 91-44-24742091, 91-44-23716322, 91-44-24894145 - Tele Fax : 91-44-23716322
**www.pramukhandhra.org/E.mail : pramukhandhra95@gmail.com**
**YEARLY SUBSCRIPTION : RS. 216/- PROMOTERS SUBSCRIPTION : RS. 2116/-**



రామానుజుడు అనగానే శ్రీరాముని సహోదరుడు లక్ష్మణుడే గుర్తుకువస్తాడు. మిగిలిన ఇరువురు సోదరులూ సత్య, శౌర్య, సౌందర్య సంపన్నులైనా, రామానుజుడు లక్ష్మణుణే.

త్రిమతాచార్యుల్లోని రామానుజులు వైష్ణవ సాంప్రదాయ ప్రదాతలు. వైష్ణవ సాంప్రదాయాన్ని నిలిపారు.

తిరుమలలోని వేంకటేశ్వరుని అర్చనా సాంప్రదాయంలో రామానుజులవారి ప్రభావమే ఎక్కువగా ఉన్నది.

వైఖానస సాంప్రదాయం ఉన్నప్పటికినీ, రామానుజుల వారి పూజా సాంప్రదాయం పేరులు ఎక్కువగా కొనసాగు తున్నాయ్.

రామానుజులు అకళంక వైష్ణవభక్తుడు, వైష్ణవ సాంప్ర దాయము నెక్కువగా పాటిస్తూ, ప్రచారం చేసిన భక్త్యా గ్రేసరుడు.

ఆయన తిరుమల కొండకు మెట్ల మార్గంలో వెళ్లేవాడు. పరమ పవిత్రమైన ఆ మెట్లపై పాదము మోపకుండా, మోకాటితోనే అన్ని వందల మెట్లూ అధిరోహించి వెళ్లి, తిరుమల వేంకట నాధుని దర్శించేవాడని కొందరు పెద్దలు చెబుతారు.

శ్రీవారి ఆలయంలో రామానుజుల వారి సన్నిధి ఉన్నది. రామానుజల మదిలో శ్రీవారి

ఉడిపి, తదితర కృష్ణక్షేత్రాలలో మధ్వాచార్య సాంప్రదాయం కొన సాగుతూంది.

వైష్ణవ ఆలయాల్లో సాంప్రదాయ పూజలు రామానుజుల సిద్ధాంతపు అడుగుజాడల్లోనే నడుస్తూన్నవి.

త్రిమతాచార్యుల్లోని శంకరాచార్యులు కేరళలోని కాలాడిలో జన్మించారు. రామానుజులు చెన్నయ్ సమీపంలోని పెరుంబు దూరులో జన్మించారు. ఇప్పటికీ ఆ గ్రామంలో రామానుజులు జన్మించిన గృహం ఉన్నది. ఆయన అర్చించిన ఆలయం గోపురంతో కొలువై ఉన్నది. స్వయంగా నేను వెళ్ళి ఆ క్షేత్రాన్ని, ఆ యింటినీ దర్శించాను. ఎప్పుడూ ఎరుగని పరవశత్వం పొందాను. శ్రీమతే రామానుజాయ నమః– అంటూ వందన శతము లర్పించాను.

ఒకటి కాదు, రెండు కాదు పలుమారులు శ్రీపెరుంబదూర్ వెళ్లి– ఏదో తెలియని ఆనం దానుభూతిని పొందాను.

రామానుజులను నేను చూడకపోయిననూ, నా ఆత్మీయ గురువులు శ్రీమాన్ శ్రీమన్నారా యణ చిన జీయర్ స్వాములవారి ముఖ బింబంలో సాక్షాద్రామానుజులు దర్శనమిస్తూం టారు. రామానుజుల సహస్రాబ్ది ఉత్సవాన్ని ఘనాతిఘనంగా జరుపాలని శ్రీమన్నారాయణ చిన జీయర్ స్వామివారు, ఇతర జీయర్

# రామానుజుల సహస్రాబ్ది జరుపుకుంటున్న శుభ ఘడియల్లో ఉన్నాం!

స్మరణ అహరమూ కొనసాగుతూనే ఉన్నది.

ఆయన పర్యవేక్షణలో అనేక వైష్ణవ ఆలయాల పూజలు జరుగుతుండేవనీ, అర్చకులు నేటికీ రామానుజుల అర్చనామార్గంలో పూజలు చేస్తున్నారన్నది వాస్తవం.

108 వైష్ణవాలయాల్లో ఆయన పూజా విధానాన్నే అనుసరిస్తున్నారు. భారత ఆచార సాంప్రదాయంలో గురువు పూజ్యుడు. గురువు కన్నా ఆచార్యుడు పూజ్యుడు.

ఆచార్య సాంప్రదాయంలో త్రిమతాచార్యులు ఆరాధనీయులు. గురుతుల్యులు. త్రిమతాచార్యులుగా శంకరులు, రామానుజులు, మధ్వాచార్యులు ప్రసిద్ధులు.

స్వాములూ తలపెట్టారని వింటున్న వీనులు రెండూ 'శ్రీమతే రామానుజాయ నమః అని ప్రతిధ్వనిస్తున్నవి. వేయి సంవత్సరాలైనా వేయింతలు ప్రతిధ్వనిస్తునే ఉన్నాయ్. సహస్రాబ్ది శకపురుషుడు రామానుజల పాదాలను స్పృశించకపోయినా, స్పృశించి, వందన శతములందించిన ఆనందం కలుగుతూంది. త్రిమతాచార్య స్వరూపా! భగవద్రామానుజా! త్రిదండి చిన జీయర్‌స్వామివారిని పరోక్షంగా అందిస్తున్నావు, నా కృతజ్ఞతా పూర్వక వందన శతములందుకో! 'ఆయురారోగ్య ఐశ్వర్య ఆయుష్మాన్ భవా' యని వీనులకు విందైన దీవెనలందించు.

– గోటేటి శ్రీరామారావు


రుచికి, సువాసనకి, ఆరోగ్యానికి నాణ్యమైన

"అజంతా"

వక్కపొడి

రవికుమార్ అండ్ కంపెని – చెన్నై

044 25204046, 26171341



అశోకా-T శాండల్‌వుడ్ - టాల్కం పౌడర్సు మరియు అశోకా-T ఆమ్లా బ్రిలియంటైన్





# తెలుగు దర్శకునికి దక్కిన స్వర్ణకిరీటం!
# దాదాబాయ్ ఫాల్కే అవార్డు!
# కాశీనాధుని విశ్వనాధుని శిరోభూషణమైంది!

నిజానికీ విశ్వనాధుణ్ణి దర్శక విశ్వనాధుణ్ణి చేసిన ఆదుర్తి సుబ్బారావుకు కృతజ్ఞత చెప్పాలి. వాహినీలో సాంకేతిక శాఖా విజ్ఞుల్లో విజ్ఞునిగా తీర్చిదిద్దిన బొమ్మిరెడ్డి నాగిరెడ్డి సోదరులకు మెచ్చుకోలు లివ్వాలి.

క్రమశిక్షణకు మారుగా నిలిచిన కాశీనాధుని విశ్వనాథ్‌ను మెచ్చు కోవాలి. నవరసాల నవావళ్ళికల్లా తీర్చిదిద్దిన ఆయన చిత్రాల విశ్లేషణను చెప్పు కోవాలి. ఆయన ఎన్నుకున్న సాంకేతిక నిపుణులకు వెన్నెదన్నెలా నిలిచిన విశ్వనాథుణ్ణి చెప్పుకోవాలి.

చిత్రాల్లో సంగీత నృత్యాలకు ప్రాధాన్యతనివ్వాలని, మార్గదర్శకత్వం చేసిన రాజకమల్, శాంతారామ్ బాణీకి చలువ పందిళ్ళు వేసిన దక్షిణ దేశ శాంతారామ్‌గా విశ్వనాథ్‌ను అభినందించాలి. నవోత్తేజంతో నిత్యానంద సిద్ధి కలుగజేసే కల్పతరువుగా వెనుకటి కథావృత్తాన్ని ముందుగానే రుచి చూపించే ఘన చాతుర్యం కాశీనాధుని విశ్వనాథ్‌దే అనాలి! కాశీలో ఎన్నో దర్శనీయ స్థలాలున్నాయ్. వరుణ– అసి నదుల సంగమం ఉంది. పవిత్రమైన గంగా నది ఉన్నది. ఎన్ని ఉన్నా కాశీవిశ్వనాధుని క్షేత్రస్థలమే కాశీ ప్రస్థాన స్థలం.

ఎందరో దర్శక సామ్రాట్‌లున్న తెలుగు చలనచిత్రసీమలో కాశీనాధుని విశ్వనాథ్‌ది ప్రత్యేక స్థానం. నటన, నృత్యమూ, సాహిత్యమూ, సంగీతముల మధ్యనున్న అవినాభావ సంపుటిని సినిమా కళలో సంపుటీకరించినవాడు విశ్వనాథ్.

ఝనక్‌ఝనక్ పాయల బాజే చిత్రం స్ఫూర్తితో సిరిసిరిమువ్వలు చిత్రాన్ని అందంగానూ దృశ్యీకరించాడు. కృత్రిమ సంగీతంతో కుహుకుహు లాడుతున్న సంగీతాన్ని 'శంకరాభరణం'తో ఆయన సశాస్త్రీయంగా మలిచి అన్ని తరగతుల (నేల టిక్కట్లతో కూర్చున్నవారి నుంచి కుర్చీ క్లాసులో (బాల్కనీ) కూర్చున్నవారి వరకూ, ఆనందించే విధంగా తీర్చిదిద్దాడు.

ఏ చిత్రానికి ఆ చిత్రమే ఘనాతి చిత్రం. అంకాల సుబ్బారావు, వడ్డాది పాపయ్య, అడవి బాపిరాజు, రాజారవీంద్ర వర్మ వంటి కళాత్మక చిత్రాల్లా తెర చిత్రాలను రూపించిన ఘన దర్శకుడు కాశీనాధుని విశ్వనాథ్. అమరసందేశం వంటి కళాత్మక చిత్రాలను దర్శింపచేసిన ఆదుర్తి సుబ్బారావు– ఏ స్వర్గసీమలోని ఏ ఇంద్రభవనంలో ఉన్నాడో కానీ, శిష్యుని విజయానికి సంబరపడుతుంటాడు. విశ్వనాధుని క్రమశిక్షణా, కళారాధనా– ముందుతరాల వారు కూడా మరచిపోరని నా విశ్వాసమూ, నా దీవెనా! శుభమ్ భవతు.

## ఆవేదనలోని వేదన!

*ఓపికలేని శరీరానికి ఊపిరి యెందుకూ?*
*ఊపిరి గల శరీరంలో*
*శక్తిని తీస్తావెందుకు?*
*అంతా నీ యిష్టంతోనే*
*కూడిన బ్రతుకే అయితే –*
*వృథాగా వృద్ధాప్యానికి*
*తీసుకు వెడతావెందుకు?*
*నీ చెప్పుచేతల్లోని*
*బ్రతుకే అయితే–*
*బండరాతిపై నెడతావెందుకు;*
*ఒంటి చక్రపు బండిని చేస్తావెందుకు?*
*ముందుకు ముందుకూ అంటూ*
*మందుమాకులతో నడిపిస్తావా?*
*నడినెత్తిపై రాయిని వేసి*
*నడు నడూయని నడవమంటావా?*
*రాయిరప్పల్ని కొలుస్తూ*
*రేయీ పవళ్ళెదురు చూస్తూ*
*రావోయి అన్నప్పుడే–*
*నను రమ్మంటావా? నా స్వాతంత్రము*
*సొంతమూ లేకుండా చేస్తావా?*
*నువు కొండ కోనలందు దాగుకోకు*
*దాసుడనని ప్రార్థించిన క్షణమే*
*దాక్షిణ్యంతో కరుణించు! దేవుడవనే నా నమ్మకం వమ్ము చేయకయ్యా!*

–గోటేటి శ్రీరామారావు

భగవంతునికి భక్తునికి
అనుసంధానమైనది


అంబికా దర్బార్‌బత్తి

# ఈ చల్లని నీళ్లలో ఏ కన్నులు దాగెనో!



గాలి వీచాలనుకున్నప్పుడు, మబ్బు మసకేసినప్పుడు, మంచుదుప్పటీ కప్పేసినప్పుడు, నలుదిక్కులా మౌనం కమ్మేసినప్పుడు నీటి నుంచి సంగీతం వినిపిస్తుంది. 'ఇదేమి వింత' అనుకునేలోపే వింత వింత శబ్దాలు వినిపిస్తాయి. ఎల్లోస్టోన్ సరస్సు మిస్టరీ!

ఉత్తర అమెరికాలోని ఎల్లోస్టోన్ సరస్సు అందాల గురించి చెప్పమని అడగండి. వినండి:

'దూరం నుంచి పడవులు వెళుతున్నట్లుగ దృశ్యాన్ని చూస్తూ జానపద కథలు గుర్తుకువస్తాయి'

'ఎల్లోస్టోన్ హోటల్ గదిలో కిటికీ దగ్గర కూర్చుని సరస్సును చూస్తుంటే సృజనాత్మకమైన ఆలోచనలు వస్తాయి. సాయంత్రపూట సరస్సును చూస్తే చేయి తిరిగిన చిత్రకారుడు నీలవర్ణంతో వేసిన అద్భుత చిత్రంలా ఉంటుంది. సరస్సు మెడలో వేసిన హారంలా ఇంద్రధనస్సు మెరిసిపోతుంది. ఆశ్చర్యాలు, అద్భుతాల గురించి చెప్పాలంటే...?

ఒకే ఆశ్చర్యం, ఒకే ఒక అద్భుతం. ఆ సరస్సు గురించి అంతగా తెలియనివాళ్ళు కూడా ఇలా చెబుతారు.

'సరస్సు' నుంచి సంగీతం, వింత శబ్దాలు వినిపిస్తాయ్.

* * *

ప్రకృతి అందాలకు ఎల్లోస్టోన్ సరస్సు పెట్టింది పేరు. రోజువారీ యాంత్రిక జీవితం నుంచి బయటపడడానికి ఎంతోమంది ఇక్కడికి వస్తూంటారు. ప్రకృతి ప్రేమికుల స్వర్గంగా పేరు తెచ్చుకున్న ఎల్లోస్టోన్ సరస్సు... వింత శబ్దాల కారణంగా మరింత ప్రాచుర్యాన్ని సంపాదించింది.

కేవలం ఆ శబ్దాలు వినడానికి వచ్చే పర్యాటకుల సంఖ్య తక్కువేమీ కాదు. ఆ శబ్దం ఇలా వినిపిస్తుంది అని నిర్దిష్టంగా చెప్పడానికి లేదు. ఒక్కో సమయంలో ఒక్కోలా వినపడుతుంది. ఎవరో భయంగా అరుస్తూ పరిగెడుతున్నట్లు కొన్నిసార్లు వినిపిస్తుంది. ఇనుప వస్తువులు ఒకదానితో ఒకటి ఢీకొన్నప్పుడు వచ్చే శబ్దం కొన్నిసార్లు వినిపిస్తుంది.

మరికొన్నిసార్లు పులి గాండ్రించినట్లు వినిపిస్తుంది. ఇంకొన్నిసార్లు ఎవరో బిగ్గరగా నవ్వినట్లు వినిపిస్తుంది.

అసలు ఈ శబ్దాలు ఎక్కడి నుంచి వస్తున్నాయి? ఆకాశం నుంచా? సరస్సు నుంచా? అనేదానికి స్పష్టమైన సమాధానం రాదు. 'శబ్దాలు సరస్సు నుంచి వినిపిస్తున్నాయని చాలామంది అనుకుంటారు. కానీ అది నిజం కాదు. సమీపంలోని పర్వతాల నుంచి వస్తున్నాయి' అన్నారు ప్రకృతి ప్రేమికుడు జాన్ ఎం. గుడ్.

శబ్దాలు అందరికీ వినిపిస్తాయి అనే నమ్మకం కూడా లేదు. 'ఎన్నోసార్లు అక్కడికి వెళ్లాను... నాకైతే ఎలాంటి శబ్దాలు వినిపించలేదు' అనేవాళ్లూ ఉన్నారు. 'ఎన్నిసార్లు వెళ్ళినా ఏవో వింత శబ్దాలు వినిపిస్తూనే ఉంటాయి' అనేవాళ్లూ ఉన్నారు. వింత శబ్దాలు కొందరికి వినిపించి, మరికొందరికి ఎందుకు వినిపించడం లేదు అనేది మిస్టరీలోని మరో మిస్టరీ!

వింత శబ్దాలు ఎక్కువగా చలికాలంలో వినిపిస్తాయట.

ఒక చలికాలంలో జాన్సన్ అనే వైద్యుడు తన స్నేహితులతో కలిసి ఎల్లోస్టోన్‌కు వెళ్లాడు. వింత శబ్దాల గురించి ఆసక్తికరంగా చెప్పుకునే విషయాలను ఎప్పటి నుంచో వింటున్నారు. తనకు కూడా వాటిని వినాలనిపించింది. ఇదీ ప్రకృతీ కృతమే తక్క మరేమనాలి? ఈ చల్లని నీళ్ళలో ఏ కన్నులు దాగెనో ఎవరు చెప్పగలరు?

## దుబాయ్ గల్ఫ్ ప్రాంతం గల్ఫు ప్రాంతంలో గర్వించదగిన ఆకాశ బస

బుర్జ్ ఖలీఫా ప్రపంచంలో ఎత్తైన నిర్మాణం. దీని ఎత్తు 2722 అడుగులు. ఈ కొలత మారలేదు. ఎత్తైన నిర్మాణం అనే కిరీటమూ మారలేదు. కాని దుబాయ్‌కి మరో కిరీటాన్ని తెచ్చిపెట్టింది. జేడబ్ల్యూ మారియట్ మార్క్యోయిస్ దుబాయ్. ఇది ప్రపంచంలో ఎత్తైన హోటల్. దీని ఎత్తు 1,165 అడుగులు. 2012 నవంబర్ నుంచి ప్రపంచ పర్యాటకులను ఆకర్షిస్తోంది. 37,50,000 చదరపు అడుగులు హోటల్. జంట భవనాలుగా మొదలైన ఈ నిర్మాణంలో ఒకటి వాడుకలోకి వచ్చేసింది. మరొకటి 2014 నాటికి పూర్తయ్యింది.


ప్రపంచంలో ఎత్తైన హోటల్‌గా గిన్నిస్ రికార్డును అందుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని జేడబ్ల్యూ మారియట్ మార్క్యోయిస్ దుబాయ్ హోటల్ జనరల్ మేనేజర్ రూప్రెచ్ క్వైట్‌స్చ్ అన్నారు. దీనిని నిర్మాణ సంస్థ ఎండి. అశోక్ కోర్‌గాన్‌కర్‌లు మురిసిపోయారు. ఇంతేకాదు ఈ సర్టిఫికెట్ కారణంగా దుబాయ్‌కి వచ్చిన వాళ్లు, తమ హోటల్‌లో బసచేయడానికి ఉత్సాహం చూపిస్తారని, దీంతో వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా ఉంటుందని భవిష్యత్తును కలర్‌ఫుల్‌గా ఊహించిన మనకు వైకుంఠాన్ని చూపిస్తున్నారు. దుబాయ్ పర్యాటనకు వచ్చినవాళ్లు, వ్యాపార లావాదేవీలకు వచ్చినవాళ్ళు ఎవరైనా సరే... ఓసారి ఈ హోటల్‌లో బసచేస్తారని, గిన్నిస్ రికార్డుల్లోకెక్కిన హోటల్లో బసచేశామని సంతోషంగా చెప్పుకోవడానికైనా ఈ హోటల్లో దిగుతారని వీళ్ల వ్యాపార లెక్కలు.

రికార్డులు బాగానే ఉంటాయి కానీ రికార్డుల కోసం తీసే పరుగులే ఆశ్చర్యంగా ఉంటాయి. ప్రపంచంలో ఎత్తైన భవనం మా దేశంలోనే ఉండాలంటూ సౌదీ కూడా ఓ పెద్ద నిర్మాణానికి పునాది వేసింది. సౌదీ అరేబియా, జెద్దా నగరంలో బుర్జ్ ఖలీఫా కంటే పెద్దగా 3280 అడుగుల ఎత్తయిన భవనం నిర్మించడానికి ప్రణాళిక సిద్ధమైంది. దీని అంచనా వ్యయం 1.2 బిలియన్ డాలర్లు. డబ్బు ఉంటే కొండమీద కోతి అయినా దిగి వస్తుందని పెద్దవాళ్లు ఎందుకనేవారో వీటిని చూస్తే అర్థమవుతోంది!

ఇంతకీ దుబాయ్‌లో ఇంత పెద్ద హోటల్‌ను కట్టింది ఎవరూ అంటే... ద ఎమిరేట్ గ్రూప్‌వారు. అయితే హోటల్ నిర్వహణను జేడబ్ల్యూ మారియట్ ఇంటర్నేషనల్ గ్రూప్ నిర్వహిస్తోంది.



# కాంభోజరాజ కథలు విన్నవారికి బ్యాంకాక్ తెలుగువారి ఆత్మీయ భూమి



థాయ్‌లాండ్ వారి భాష మనకు పరిచితంగా అనిపిస్తుందని ఆ దేశం వెళ్ళిన మనవాళ్ళు చాలామంది చెపుతుంటారు. నిజమే థాయ్‌భాషకు తెలుగు భాషకు అవినాభావ సంబంధం ఉంది. ప్రాచీనాంధ్ర నౌకా జీవనంలో పేర్కొన్నట్లు ఈనాటి థాయ్‌లాండ్, మలేసియా, సింగపూర్, ఫిలిప్పైన్స్, కాంబోడియా భాషలు తెలుగు భాషా ప్రభావంతోనే ఏర్పడ్డాయి. అయితే ప్రాంతం మారేసరికి ఆ పదాలు పలికే విధానం మారడం లేదా అపభ్రంశం చెందడంతో వేరే భాషకు సంబంధించినదిగా అనిపిస్తుంది. 1923లో కీ.శే. భావరాజు వెంకట క్రిష్ణారావుగారు రచించిన 'ప్రాచీనాంధ్ర నౌకాజీవనం'లో ఈ విధంగా ఉంది.

'జావా ద్వీపమును మన పూర్వులు 'సువర్ణద్వీపం' అనేవారు. ఈ సువర్ణ ద్వీపంలోనూ, దానిని జేరియున్న బలి ద్వీపములోను ప్రాచీనాంధ్రుల వలన రాజ్యముల ఛాయలు స్పష్టంగా కనిపిస్తున్నవి. ఈ దేశాలు దాటిపోతే కనిపించేది సయాం దేశము. దీనిని పూర్వము ఆంధ్రులు శ్యామదేశమని పిలిచేవారు. శ్యామదేశంలో నిలిచివున్న బ్రాహ్మణ మతము మన దేశము నుండి గొనిపోబడినదే! దీనికి ఉత్తరంగా కాంభోజ దేశమున్నది. కాంభోజ దేశానికి ఆంధ్రదేశానికి ఉండిన సంబంధం కాంభోజరాజు చరిత్రలో కనిపిస్తుంది. కాంభోజానికి నేటి పేరు కాంబోడియా. ఈ కాంభోజ దేశానికి ఉత్తరాన అన్నాం, ఇండో చైనా రాజ్యాలున్నాయి. వీటికి పూర్వపు పేరు చంపాదేశం. ఇచట మొదట వలసలు ఆంధ్రదేశీయులు. చంపాదేశంలో కనబడే ప్రాచీన లిపి ఆంధ్రదేశంలో ఆ కాలంలో అనగా క్రీ.శ. ఒకటి, రెండు శతాబ్దాల నాటి ప్రాచీన బ్రాహ్మి లిపి. ఇంకో విషయం ఫిలిప్పైన్ దీవుల్లో మాట్లాడే భాషలో తెలుగు మాటలు ఇంచుమించుగా నేడు తెలుగుదేశంలోని వ్యవహారంలోనే 190 వరకు ఉన్నాయంటారు.

ఎల్ఫిన్‌స్టన్ దొర కళింగాంధ్రుల యధనివేశ సంస్థాపనా చరిత్రమును వ్రాయుచూ, స్వల్ప సంఖ్యాకులగు నీ దేశీయులు సాహసికులయి బయలు దేరి బంగాళాఖాతమును దాటి, హిందూ మహా సముద్రమునకు జొచ్చి యచ్చటి సుమత్రా, జావా ద్వీపములను జేరి వలసలేర్పరచుకుని, అచ్చటి అనాగరికులగు ద్వీపవాసులను నాగరికులను జేసి యుద్ధరించిరనియు, తమ యవద్వీప ప్రవేశ చిహ్నముగా క్రీ.శ. 75వ సంవత్సరమున ఒక శకము ప్రారంభించియుండిరనియు జావాద్వీప చరిత్రము వలన దెలియుచున్నదని వ్రాసియున్నాడు. ఆ సంవత్సరమునందే కృష్ణా, గోదావరి ముఖద్వారములందుండి రేవు పట్టణములలో నొకదాని నుండి ఆదిత్యుడను రాకుమారుడొకడు సైన్యసమేతుడైన జావాద్వీపముపై దాడి చేసి జయించెనని ఈ ద్వీపమున మరియొక ప్రతీతి గలదట. మరియు నా దేశమున ఆంధ్ర రాజుల గూర్చి దెలిపెడి మహాగ్రంథమొకటి గూడా కలదని తెలియుచున్నది. జావా దేశ పరిజ్ఞానమును సంపాదించగలిగినచో, ఆంధ్రదేశ చరిత్రాత్మకములగు నూతనాంశ ములు వెలికిరాగలవు"

మలేషియాలో భాషను 'బాస' అంటారు. అలాగే కౌలా–లంపూర్ అనేది స్వచ్ఛ మైన తెలుగు పదం – 'కవుల అలంపురం' (పదో శతాబ్ది వరకు నేటి మలేషియాలో వర్థిల్లిన భాష కవి భాష. అటు తరువాత ఆ భాష చాలా మటుకు రూపు మార్చుకోవ డమో, మాయమైపోవడమో జరిగింది. కళింగాంధ్రుల తెలుగు భాషే పదవ శతాబ్ది నాటికి అక్కడి స్థానిక భాషలతో మిశ్రితమై కవి భాషగా పిలువబడింది) కంబోడియా రాజధాని నామ్‌ఫెన్. ఇది కూడా అచ్చ తెలుగు పదం. దీని అర్థం దేవదేవుడు. అలాగే కంబోడియాలోని ప్రసిద్ధ అంకోర్‌వాట్ దేవాలయం. అంగాకార వటవృక్షం గల దేవాలయం అంటే ఏనుగు రూపంలోని చెట్టు.

థాయ్‌భాష కూడా తెలుగు భాష నుండే పుట్టింది. అయతే, పదాలు చాలా మటుకు అపభ్రంశం చెందడంతో వాటి మూలపదాలు అర్థం కావు. కేవలం కొన్ని పదాలు సువర్ణభూమి, విమానం, మహాతిలక వంటివి తెలుస్తాయి. మన తెలుగు పదాలకు మూలపదాలు చాలా దూరం వెళ్ళిపోయాయి.

'బ్యాంకాక్' అంటే జామపండు అని ట్రావెలోకం రచయిత చెప్పారు. కానీ బ్యాంకాక్ అనే పథం 'భంగశ' అనే పదం నుంచి వచ్చింది. దీని అర్థం తేనెటీగ. ఆనాడు 'క' అనే పదాన్ని ఎంతో ఇష్టంగా వాడేవారు. అందుకే స్వాదిక, కార్పుంక పదాల్లో 'క' అనే పదం కనబడుతుంది. స్వాదిక (స్వాగతం), అనే పదం 'స్వాగతిక' అనే పదం నుంచి ఏర్పడింది. అలాగే కార్పుంక (థాంక్స్) కారుణ్యక అనే పదం నుంచి వచ్చింది. మా చిన్నతనంలో ఎక్కువ 'క'భాషను మాట్లాడేవాళ్లం. నిజం చెప్పాలంటే కొన్ని తెలుగు పదాలు ఆంధ్ర దేశం నుంచి ఏనాడో వలసపోయాయి. చాలా పదాలు తమిళనాడులోను, కర్ణాటకలోను, ఒరిస్సాలోను అర్థాలు మార్చుకుంటే, మరికొన్ని ఆగ్నేయాసియా దేశాల్లో అపభ్రంశ రూపంలోకి మారిపోయాయి. ఇది కాలానుగుణంగా జరిగిందే! వాటిని ఒకచోట చేర్చి, ఆ నాటి మన తెలుగు భాషా పదాలు ఎన్ని లక్షల్లో ఉండేవో తెలుసుకుంటే ఆశ్చర్యమేసుంది. ఈనాటి 'తెలుగు' అనే పదం యొక్క మూలపదం 'తాళ అంగద'. ఇది కాలక్రమంలో తాళంగ్, తెళంగ్, తిలంగ్, తైలంగ్, తెలుంగు, తెలుగుగా స్థిరపడింది. ఆనాటి తెలుగువారిని ఆగ్నేయాసియా దేశాల్లో 'తైలంగ్'లని పిలిచేవారు. ఇందులోని 'లంగ్' మాయమైపోయి ల్యాండ్ వచ్చి థైల్యాండ్‌గా పిలవబడింది. కాలక్రమంలో ఇది థాయ్‌లాండ్‌గా మారిపోయింది. ఇలా భాషలో కాలానుగుణంగా అనేక మార్పులు వచ్చాయ్.

SRI RAJARAJESWARI JEWELLERY

The Oldest Jewellery Shop in Pondy Bazaar

81, Pondy Bazar, T. Nagar, Chennai - 600 017.
Phones : 28152387, 28154653

*The Purest Treasurer Mortal Times Afford is Spotless Reputation*

# ఊరు పొమ్మనలేదు! నోరు జారి ఎవరూ మరో ఊరు వెళ్లమనలేదు!

ఉన్న ఊరిలోనే ఉపాధ్యాయ ఉద్యోగం దొరికింది. ప్రక్కనే పత్రికా రచన చేసుకునే సౌలభ్యం కలసివచ్చింది. బాలరచయితగా రచనలు ప్రారంభించాను. బాలల పత్రికను ప్రారంభించాను. ఆ పత్రిక ద్వారానే పెద్దలను ప్రోత్సహించాను. ఆత్మీయులు కొందరు, మునిసిపల్ కౌన్సిలర్లూ, ఛైర్మన్లూ, పార్టీ నాయకులయ్యేట్టు ప్రోత్సహించాను. ఎవర్ని నాయకులిగా ప్రోత్సహించినా ఏ పార్టీ సభ్యత్వమూ తీసుకోలేదు. అందరికీ హితునిగానే ఉన్నాను. అంతర్గతంగా కాంగ్రెస్ అంటే వల్లమాలిన అభిమానం అయినప్పటికినీ కమ్యూనిస్టులతో కయ్యం లేదు. కళా సాంస్కృతిక కార్యక్రమాలందు ఆసక్తిని చూపిస్తూండే వాడిని. తరచూ ప్రయాణాలు చేస్తుండేవాణ్ణి. పాలకొల్లు నుంచీ భీమవరం, రాజమహేంద్రవరం ప్రయాణాలు చేస్తూండటం వలన రైళ్లల్లో విక్రయించే కొవ్వలి, జంపన, మానాపురం వారి నవలలను చూస్తూండటంతో– నేను కూడా నవలలు వ్రాయడంపై ఆసక్తి చూపాను, గానీ ఎక్కువ ఆసక్తిని చూపలేదు. విజయవాడ నుంచీ వచ్చే 'చిత్రకళ' సినిమా మాసపత్రికనూ, వరంగల్ నుంచీ వచ్చే 'చిత్రవిచిత్ర' పక్షపత్రికపై మనసు పడడంతో అలాటి మాసపత్రికను నడపాలనే సంకల్పం బలంగా కల్గింది.

ఆ సంకల్పం వికల్పం కాలేదు. పాలకొల్లు వారొక్కక్కరే మద్రాసుపై ఆసక్తిని పెంచుకుని మద్రాసు వెళ్ళడంతో ఆ ఆసక్తికి శక్తి కలిగింది. దానికితోడు మా పినతల్లిగారి చిన అల్లుడు వాడ్రేవు సుబ్బారావు మద్రాసులోని ఆస్ప్రో కంపెనీలో పనిచేస్తూండడం నాకొకింత నీడ దొరికింది. మద్రాసు జార్జిటౌనులో నివాసం, తండియార్పేటలో ఉదయపుటుద్యోగం, తరువాత మౌంట్‌రోడ్‌లోని ప్రజాపత్రిక లోని ఉద్యోగ విధుల కోసం కాలినడకనే నడవడంతో రోడ్లలోని ఎత్తుపల్లాలు చదునైపోయాయ్. కాబట్టి జీవనమార్గ సూచిక శుభ సూచికగా పరిణమించింది. వొట్టి మనిషిగానే, ఘట్టి నమ్మకంతో వచ్చాను. వచ్చీ రాగానే ఆంధ్రకేసరి ప్రకాశం పంతులుగారి సంపాదకత్వాన ప్రారంభింపబడ్డ ప్రజా పత్రికలో ప్రూఫ్‌రీడర్ పని దొరికింది. కానీ ఆ పత్రిక ఎంతో కాలం నిలవలేదు. వావిళ్ళ వేంకటేశ్వరశాస్త్రి గారి త్రిలిజ్గ వార పత్రికలో అవకాశం లభించింది. అది ఒక పూట పార్టుటైము ఉద్యోగమే. రు.35ల వేతనమే! అదృష్టమే ఒక మెట్టు యెక్కించింది. డా॥ డి. అప్పారావుగారి 'పాపాయి, సూర్య ప్రభ' మాసపత్రికలకు సంపాదకునిగా పనిచేసే అవకాశం లభించింది.

సూర్య ప్రభ ప్రతిక మూలకంగా సినిమావారి నలుగురితో పరిచయ భాగ్యం కలిగింది. సినిమా నటుడు రాజనాలతో ప్రగాఢ పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం దృఢమై, స్వంతంగా 'మధురవాణి' పత్రికను స్థాపించే అవకాశం కలిగించింది. ఎన్టీరామారావు, పుండరీకాక్షయ్య, డి.వి.యన్.రాజు, సుబ్బారాయుడనే ఓ మంచి వ్యక్తి ప్రోత్సాహం లభించింది. ఇలా ఒక్కక్క మెట్టునే అధిరోహిస్తూ ఆరోహణా మార్గంలోనే జీవనం సాగిస్తూ వస్తున్నాను.

# పాలకొల్లును విడిచి వచ్చిన తరువాత ఎన్నెన్నో ఊహలు గుసగుసలాడాయ్! గుప్పెడు గుప్పెడుగా గుండెను తాకుతున్నాయ్

రెండు వందల ఎకరాల జమీందారీ ఊరంత విశాలంగా ఉండే మండువా లోగిలీ, పెరట్లోని మంచినీటి చెరువూ, బత్తాయి, నిమ్మ, కొబ్బరి తోటలూ, వీధి అరుగును ఆనుకుని ఉన్న శ్రీరామాలయం, వీధి మొగన తాతగారు కట్టించిన శివాలయం, ఆ ప్రక్కన ఉన్న అర్చకుల యిళ్ళూ అవీ తాతగారు కట్టినవే. వీటన్నిటినీ చూస్తూ చూస్తూ, గొప్పులూ, గోతుల మట్టిరోడ్డున గంట ప్రయాణం చేసి, పాలకొల్లు చేరాను.

పాలకొల్లులో నిర్మించుకున్న యిల్లునూ, ఎం.ఎం.కె.ఎన్. మున్సిపల్ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేసి ఎస్.ఎస్.ఎల్.సి. సర్టిఫికేట్‌ను తీసుకుని అక్కడ హయ్యర్ ఎలిమెంటరీ స్కూలులో అన్‌ట్రైన్డ్ ఉపాధ్యాయునిగా పనిచేస్తూ వచ్చాను. అదీ విడిచిపెట్టాను. పత్రికా రచనా వ్యాసంగంపై గల యిచ్ఛతో 'మధురవాణి' పత్రికనూ నవలా రచనలు చేసాను. ప్రచురించాను.

ఈ సంఘటనలన్నీ మద్రాసు సెంట్రల్ స్టేషన్లో దిగిన తరువాత ఫ్లాష్ బాక్‌లా స్ఫురణకు వచ్చాయ్.

# మద్రాసులో తెలుగుతనం ముద్రితమై ఉన్నది! నా కెప్పడూ మద్రాసు (చెన్నై) తెలుగుతనంతోనే కనిపిస్తుంది!

### - ఆర్యవైశ్యులు తెలుగు సంస్కృతిని ఎక్కువగా కాపాడుకుంటున్నారు -

### - తెలుగువాళ్ళు తెలుగువాళ్ళుగానే ఉన్నారు -

భాషా రాష్ట్ర నినాదంతో మద్రాసు నుంచి కొందరు తెలుగు ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లినప్పటికినీ తెలుగు సోయగపు వన్నె తగ్గలేదు. 65 సంవత్సరాలకు పైగా మద్రాసులో ఉంటున్నా, పరాయి రాష్ట్రంలో ఉంటున్న భావన యెప్పుడూ కలుగలేదు. మా అబ్బాయిలు ముగ్గురూ యిక్కడే తెలుగు చదువుకున్నారు. తెలుగు సంస్కృతీ సాంప్రదాయాలను మరచిపోలేదు. వాచికంలోని యాస పోలేదు. తెలుగు బాగా మాట్లాడతారు, వ్రాస్తారు. తెలుగు పత్రికలను చదువుతారు. ఒక్క ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభ రెండు పత్రికలు తక్క, ఈనాడు, ఆంధ్రజ్యోతి, సాక్షి వంటి ప్రముఖ తెలుగు దినపత్రికలు యిక్కడ నుంచే ప్రచురితమవుతూన్నాయ్.

సూర్యోదయానికి ముందు సుప్రభాతం పలుకుతాయ్. తెలుగు వారింటింటా తెలుగు దినపత్రికలు తారాడుతూంటాయి. మా ప్రముఖాంధ్ర పత్రిక చెన్నయ్‌లో పుట్టడం వల్లనేమో 22 సంవత్సరాల్నుంచీ అవిచ్ఛిన్నంగా వెలువడుతూంది. మా రామరాజ్ ప్రింటర్స్ 52 సంవత్సరాలుగా తెలుగువారికి సేవలందిస్తూ, తెలుగువారిప్రెస్‌గా ముద్రితమైపోయింది.


ప్రపంచ తెలుగు సమాఖ్య, అఖిల భారత తెలుగు సమాఖ్య, పెరంబూర్ తెలుగు సంఘం, ఆంధ్రమహిళా సభ, తెలుగు బ్రాహ్మణ మహాసభ వంటి తెలుగు సంఘాలెన్నో ఇక్కడ పురుడుపోసుకున్నవే! ఇప్పటికీ నవనవోజ్వలంగా నడుస్తున్నాయి! తెలుగు పండుగలన్నీ తెలుగు వా(ర్తా)తావరణంతోనే నడుస్తున్నాయ్. అష్టావధాలున్నాయి, శతావధానాలూ యిక్కడే చక్కని తెలుగు భాషాదనంతో చిక్కగా నడుస్తూన్నాయి. ఎర్రగా బుర్రగా ఉండే సూర్యునిగా ఉండే చెన్నపురి ఆంధ్ర మహాసభ మూతపడినా, 'ఆస్కా' అని ముద్దుగా పిలువబడే ఆంధ్రా సోషల్ అండు కల్చరల్ అసోసియేషన్ భవనం తెల్లగా మల్లెపూకాంతుల కన్నా మిన్నగా మిన్నుముట్టే తెలుగు ఆనందాన్ని ఆస్వాదింపచేస్తూంటుంది. అనేక ఇతర సంఘాలకు పెద్ద మనస్సుతో భాషా సంస్కృతికీ చోటు కల్పిస్తుంటుంది. పెసరట్టూ, ఉప్మాల రుచీ, శుచీ యిక్కడే నిలిచి ఉన్నది. ఆవకాయ, గోంగూర పచ్చడి, అల్లప్పచ్చడి, కొబ్బరిపచ్చడీ, కారప్పొడిలతో కల తిండి ఇక్కడే ఉంది. ఇప్పటికీ జార్జిటౌనులోని నేషనల్ లాడ్జిలో తెలుగు రుచులు రుచ్యమవుతూంటాయ్. ఎందునా మద్రాసు ఆంధ్రదేశాన్ని మించి ఉందే కానీ, తక్కువగా లేదు. నీకు నీవుగా విడిపోయి దగాపడ్డావు తెలుగువాడా! మద్రాసు నీకేంవీ లోటు చేయలేదు అన్న విశ్వాసం కలిగింది. శుభమ్ భవత్ అంటూ దీవించినట్టుంది.

# సప్తస్వరాల రాజేశ్వరుడు సాలూరి రాజేశ్వరరావు

**1935**లో 'శ్రీకృష్ణలీలలు' చిత్రంలో తన 13వ ఏటే ముఖానికి రంగువేసుకున్న బాలనటుడు. నటన నుండి సంగీత దర్శకత్వానికి ఎదిగాడు. 1939లో నిర్మించబడిన 'జయప్రద' చిత్రంగా సాలూరివారి తొలి చిత్రం. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో పేరు ప్రఖ్యాతులను గొనితెచ్చిన చిత్రం వాహినీవారి 'మల్లీశ్వరి' చిత్రంలో దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి సాహిత్యానికి రాజేశ్వరరావు అందించిన సంగీత బాణీలు బంగారానికి సువాసన అబ్బినంత గొప్పదనం చేకూర్చాయి.

అంతకు ముందు జెమినీ వాసన్‌గారు నిర్మించిన 'చంద్రలేఖ' చిత్రం ఘనవిజయం తెచ్చింది. ముఖ్యంగా డ్రమ్ములపై కూర్చిన నాట్యానికి రాజేశ్వరరావు కూర్చిన సంగీత స్వరకల్పనకు సాటి ఏదీ ఇంతవరకూ రాలేదు. రాజస్వరరాజుగా దేశ ప్రఖ్యాతి నొందాడు.

బిఎన్‌రెడ్డిగారు ఉత్తమ సంస్కారంతో మల్లీశ్వరి రూపొందించిన ఘనతలో సగం సాలూరి రాజేశ్వర రావుగారి సంగీతానికి దక్కుతుంది. ఈ చిత్రంలో దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి పాటల పరిమళాలు శ్రోతలకు వీనుల విందు చేస్తాయి. ఆరుమాసాల కాలం 'మల్లీశ్వరి' చిత్రానికి మ్యూజిక్ కంపోజింగ్ చేసారు రాజేశ్వరరావు. ఘంటసాల వెంకటేశ్వరరావు, భానుమతి రిహార్సల్స్ సౌండ్ ఇంజనీర్‌గా పనిచేసిన 'కృష్ణఅయ్యర్' పాటలను నిర్దిష్టంగా, రసాత్మకంగా రికార్డు చేసామని చెప్పుకుంటుండేవారు. రాజేశ్వర రావు సినిమా అంతా నేపథ్య సంగీతం సంప్రదాయ బద్ధంగానే వినిపించి రక్తికట్టించారు. ఈ చిత్రంలో ఇరవై పాటలున్నాయి. శాస్త్రీయ రాగాలను సెమీ క్లాసికల్‌గా రాజేశ్వరరావు స్వరపరచినట్లు అప్పట్లో చెప్పుకునేవారు.




సంగీతపరంగా 'మల్లీశ్వరి' నృత్యగీతం జావళిని భానుమతి పాడారు. నాట్యం కూడా చేసింది ఆమే! ఇది కాఫీరాగ సంబంధితం. అయితే దీనిలో కవి పద్యం చెప్పి నప్పుడు 'భళిరా..' అనేదాన్ని బిళహరి రాగంలో రాజేశ్వరరావు సంగీత ప్రియుల్ని ఆకట్టు కునేట్టు స్వరపరచడం విశేషం. గుడి దగ్గర నీళ్ళు తోడేటప్పుడు స్త్రీల జానపద గీతం పాటనైతే భాను మతి, అనసూయ బృందగానం చేసారు. ఆ పాట 'నోమనోమన్నలాల, నోమన్నలాలలో... చందమామ' అని సాగుతుంది. ఇంకోపాట బండిమీద మల్లి, నాగరాజులు వెళుతూ 'పరుగులు తీయాలి. గిత్తలు ఉరకలు తీయాలి' పాడింది శృతి శుభంగా సాగు తుంది. ఆ జంట విరహగీతం 'ఆకాశవీధిలో హాయిగా ఎగిరేవు' పాటను భీంపలాస్, కలంగాడి, కీరవాణి, హంసానంది రాగాలలో బాణికడితే ఘంటసాల, భానుమతి గాత్రాలలో మాధుర్యం వెలికితీసిన ఘనత సాలూరివారికే దక్కింది. మల్లీశ్వరికి వీడ్కోలు ఇచ్చేపాట 'పోయిరావే తల్లి పోయి రావమ్మా' పీలు, శహనా, పున్నాగవరళి రాగాలలో కర్ణ పేయంగా మలిచారు. అద్భుతమైన మరోగీతం 'మనసున మల్లెల మాలలూగెనే' పాట చిత్రీకరణలో బి.ఎన్.రెడ్డిగారి దర్శకత్వ ప్రతిభ, రాజాగారి సంగీత సంపుటీకరణం అసాధారణం అనిపిస్తుంది.

బి.ఎన్.రెడ్డి గారి 'బంగారుపాప, బంగారు పంజరం, పూజాఫలం, రంగులరాట్నం' వంటి కళాఖండాలకు కూడా సంగీతం సమకూర్చిన వారు సాలూరివారే. రాజేశ్వరరావు సంగీతాన్ని సమకూర్చిన పాటల్లోని మెలోడీని ఆయన కుమారులు వాసురావు, కోటిగార్లు చాలావరకు పుణికి పుచ్చుకున్నారనే చెప్పాలి. సాలూవారు 'లాలి, జాలి పాటలు, గంభీరమైన పాటలు, లలిత, శృంగారభరితమైన పాటలు, హాస్యరసం చిప్పిల్లే పాటలు వంటివెన్నింటికో స్వరం కట్టిన సంగీత మర్మజ్ఞుడని చెప్పాలి. ఎ.ఎన్.ఆర్. సావిత్రి నటించిన 'ఆరాధన' జగపతి చిత్రం కోసం అది బెంగాలీమూలమైనా తెలుగు 'నా హృదయంలో నిదురించే చెలీ..' పాటగా మలచినా అది స్వతంత్ర ప్రతిపత్తిగల పాటగానే అలరారుతుంది. ఇంకో చిత్రం 'డాక్టర్ చక్రవర్తి' చిత్రంలో 'జిజావంతి' రాగంలో రాజేశ్వరరావు స్వరపరచిన 'మనసున మనసై' పాట వీణపాటగా ఎంతో మనోహరంగా మలచబడింది.

'పగలే వెన్నెల.. జగమే ఊయల' 'పూజాఫలం' చిత్రంలో జమున మీద చిత్రీకరించబడింది. ఈ చిత్రంలో హీరో అక్కినేని నాగేశ్వరరావు. ఇంకోపాట 'మిస్సమ్మ' (పాతది) చిత్రంలో 'బాలనురా మదనా' పాట 'ఖరహర ప్రియ' రాగంలో అద్భుతంగా సాలూరి మలచిన తీరు అద్భుతం. 'అందాల బొమ్మతో ఆటాడవా' అన్నగీతం 'అమరశిల్పి జక్కన' లోనిది. ఇదే ఒరవడిలో ఆయన 'భైరవిరాగం'లో 'విప్రనారాయణ' చిత్రంలో 'ఎవ్వాడే అతగాడెవ్వాడే' అనే బాణీలను స్పృశిస్తే ఆ స్వరమాంత్రికుడి అపూర్వ సృష్టి అర్థమవ్వకుండా ఉండదు. హాస్యరసం చిప్పిల్లే పాటలకు బాణీకట్టడంలో సాలూరివారు సిద్ధహస్తుడే. 'కులగోత్రాలు' చిత్రంలో హిందీపాటను అనుసరిస్తూ 'జియానో జియకుభ్ బోలుదో' తెలుగు పేకాట ప్రియుల్ని ఉద్దేశిస్తూ 'అయ్యయ్యో జేబులు ఖాళీ ఆయనే' అంటూ ఎంతో చమత్కార పూరితంగా మలిచారు. ఆ పాట రాసిన కవి కొసరాజువారికి కొంత క్రెడిట్ దక్కుతుంది.

మాధుర్యాన్నిచ్చే సంగీత బాణీల కోసం రాజీపడ కుండా రాజేశ్వరరావు అమితంగా పరితపించే మనిషి. అందుచేత ఎంత ఆలస్యం జరిగినా నెలల తరబడి అలా నిరీక్షించవలసి వచ్చేదని బి.ఎన్.రెడ్డి చెప్పుకొచ్చేవారు. రంగులరాట్నం చిత్రంలో దాశరథి కృష్ణమాచార్యులు విరచిత గీతం 'నడిరేయి ఏ ఝా(జా)ములో..' ఘంటసాల, జానకి పాడిన గీతం ఎంతో ప్రజాదరణకు పాత్రమైనది. ఇంకోపాట 'కనరాని దేవుడే' పాట నేటికవే ఆణిముత్యాలు! 'చేప రూపమున...' అనే పాట, దీనికి వైణిక విద్వాంసులు స్వర్గీయ ఈమని శంకర్‌శాస్త్రి గారు వీణా నాదాన్ని సహకారంగా అందించారు. ఇదీ నాలుగు కాలాల పాటు గుర్తుండిపోయేదే. 'బంగారు పంజరం' చిత్రంలో దేవులపల్లివారు సాహిత్యాన్ని అందించిన పాట 'పగలైతే దొరవేరా' జానకిగారి చేత పాడించారు. 'బంగారుపాప' చిత్రంలోనూ సాలూరివారు తొలు బొమ్మలాట పాటనొకదానిని స్వరపరిచారు. అది 'తాధిమి కతధిమి తోలుబొమ్మా' ప్రేక్షకాదరణను నోచు కున్నది. ఇదే విధంగా యిదే చిత్రంలో ఆయన 'వెడలె రాజకుమారుడు' 'ఈ వెన్నెల మల్లె విరిపందిరి లోన' అన్నది తెలుగు ప్రేక్షకుల మదిలో పదిల పరచుకోదగినదై ఏ పాటకాపాట ఆపాత మధురంగా మలచబడడంలో రాజేశ్వరరావు రాజేశ్వరరావే! పెంపుడు కొడుకు, రాజుపేదా, భలే అమ్మాయిలు, చెంచులక్ష్మి, భక్త ప్రహ్లాద, భీష్మ, అప్పుచేసి పప్పు కూడు, భార్యాభర్తలు, కులగోత్రాలు, రాణీరత్నప్రభ, ఆత్మీయులు, దేశద్రోహులు, అమాయకురాలు, ఇద్దరు మిత్రులు, చదువుకున్న అమ్మాయిలు, బంగారు కలలు, జైజవాన్, అమెరికా అబ్బాయి వంటి ఎన్నో సంగీత దర్శకత్వం నెరపిన రాజేశ్వరరావు చిత్రాలు. సప్తస్వరాల స్వర రాజేశ్వరుడు అనిపించాయి. పాటలు వింటుంటే శ్రోతలు సంగీత సాగరంలో ఓలలాడుతున్న అనుభూతిని పొందుతారు. ఆయన బాలాంత్రపు రజనీకాంతరావు, బసవరాజు అప్పారావు, రాజుగారి తండ్రి సన్యాసిరాజు వంటివారు వ్రాసిన పాల దగ్గర్నుంచి సంగీతం సమకూర్చి ఆయా రచయితల సాహిత్యానికి వన్నె చేకూర్చిన సంగీత స్రష్ట. సంగీత పరంగా తాను ఎవరికీ తలవంచని గొప్ప మేధావి. అందువల్లనే కొన్ని చిత్రాలకు పనిచేస్తూ సగంలోనే నిష్క్రమించిన సందర్భాలు కూడా లేకపోలేదు. భౌతికంగా రాజేశ్వరరావు గారు అక్టోబర్ 25, 1999లో తనువు చాలించారు. కానీ ఆయన స్వరపరచిన పాటలు జనంలో జన్మజన్మాలూ మన్ననలందుతూనే ఉంటాయ్.

**(విశాలాక్షి పత్రికకు, డా॥ మంతెన సూర్యనారాయణ రాజుగారి కృతజ్ఞతలు)**




# దివి భువిల శివరూపం కాశీ!

**కాశీలో కైలాసుడు వాసికెక్కాడు!**
**ఊరిలో సూరీడు పేరు కెక్కాడు!**
**వాసిగన్న కైలాసుడు ముక్కంటివాడు!**
**పేరుగన్న సూరీడు పండంటివాడు!**
**ఇద్దరికీ ఉందమ్మ మండేటి బుద్ధి!**
**దుష్టులను చెండాడే సద్బుద్ధి అదీ!**

పర్వతరాజపుత్రి పార్వతితో శివుని వివాహం అయిన తర్వాత, ఈ భువిపై తమకు వాసయోగ్యమైన ప్రదేశంగా కాశీపట్టణంగా శివుడు ఎన్నిక చేసుకున్నాడు. నిరంతరవాహిని గంగానది వల్ల కాశీక్షేత్రం సమశీతలమై, మనసును ఆహ్లాదపరిచే చల్లగాలులతో హాయి గొలుపుతూంటుంది.

దేవతా విహార క్షేత్రమైన హిమవత్పర్వత ప్రాంతాన్ని దివిగా అభివర్ణించవచ్చు. ఆ దివిలో కైలాస పర్వతం లేక వెండికొండ శివపార్వతులు నివాసం, ఇచ్చట శివుడు జటాఝూటధారి. మెడచుట్టూ సర్పహారాలు, ఒడలంతా విభూతి పూత. ఈ విభూతి కేవలం ప్రేతభూమిలో మానవ శరీర దహనాంతరం మిగిలిన బూడిద (విభూతి) మాత్రమే! చేతిలో త్రిశూలం, ఢమరుకం, మరొక చేతిలో భిక్షాపాత్ర.

ఒక గృహస్థునిగా దర్శనం ఇచ్చే శివుడు, తన భార్యాబిడ్డలతో సంతతిత సంతోషాలతో విలసిల్లే సమయాలో శరీరంపై ఉండే విభూతిపూత, పరిమళభరిత గంధపు పూతగా మారుతుంది. మెడచుట్టూ ఉండే పాపహారాలు (పాప = సర్పము) పవిత్ర రుద్రాక్షమాలలుగా రూపాంతరం చెందుతాయి. తలపై చల్లని వెన్నెలలు కురిపించే చందమామ అలంకారమవుతుంది. ఫాల భాగాన ఉండే త్రినేత్రం అర్ధనిమిలీతమై, ప్రశాంతతను చాటుతుంది. దివిలోని రూపమైనా, భువిలోని రూపమైనా, ప్రశాంత రూపమైనా, ప్రచండ రూపమైనా, భిక్షార్థి రూపమైనా, రక్షార్థి రూపమైనా, శివరూపం సదా దర్శనీయమే! శివనామ స్మరణ మాత్రాననే, సర్వపాపాలూ హరించి పోతాయిని భక్తుల విశ్వాసం.

నవదంపతులైన శివపార్వతులను తమ నివాసప్రాంతంగా వారణాసి పట్టణాన్ని మాత్రమే ఎంచుకోవడానికి కారణం ఇదీ- అని 'కాశీఖండం' గ్రంథంలో అభివర్ణించబడింది.

అంబరచుంబితమైన హర్మ్యాలు, నవరత్న ఖచితమైన కుడ్యాలు, నిరంతర అన్నదాన కార్యక్రమాలు, విజ్ఞాన వీచికలతో, భక్తజనుల శివనామ స్మరణలతో, అనంత సంతోష సాగరమే తప్ప, ఇసుమంత అయినా దుఃఖము, బాధ కానరాని నగరంగా విలసిల్లుతూ ఉంటుంది. వారణాసి, వచ్చినవారు ఇచ్చటనే స్థిరనివాసము ఏర్పరచుకుంటున్నారు. ఈ సుందర సురచిర దివ్యానుగ్రహ నగరాన్ని గురించి విని, దేవలోక ప్రముఖులంతా కాశీక్షేత్రానికి వచ్చి, గంగానదీ తీర విహారం చేసి, తిరిగి తమ తమ స్వస్థలాలకు వెళ్లడానికి ఇష్టపడక, ఇక్కడే స్థిరపడినవారున్నారు. అంతమంది దేవతలు, దైవ స్వరూపాలు, విజ్ఞాన విశారదులు, తమ తమ స్వస్థలాలను వీడి, వారణాసికి రాగా, 'మా నవ దంపతులం అక్కడికి వెళ్లి ఒంటరిగా ఉండటం పాడికాదు కదా... అందుచేత మేమునూ ఇచ్చటనే స్థిరనివాసముండెదము' అని శివపార్వతులు నిర్ణయించుకున్నారట! ఎంచి చూచిన ఇది ఎంతో సమంజసంగానే ఉంది కదా!

## పాపరహితం - కాశీ పట్టణం

కాశీక్షేత్రమే గాక, పరిసర ప్రాంతాలు కూడా శివమయమే! ఇచ్చట ప్రతి ఇసుక రేణువూ ఒక శివలింగమే! వీచే గాలిలో వినిపించేది శివ నామమే! ప్రాణకోటి గుండె చప్పుళ్లు కూడా 'శి-వ' అనే లక్షర (అ+క్షర= నాశనములేనిది) శబ్దాన్నే వినిపిస్తాయి. శుకపిక రవాలు కూడా శివాక్షరీ మంత్రాన్నే వినిపిస్తాయి. కాశీపట్టణపు భూమిలో, గాలిలో, పారే నీటిలో ఎటుచూసినా, ఏమి విన్నా అంతా శివమయం. ఆ కారణంగా 'అకారణంగా' ఎవరూ అన్నృతం ఆడరు. పాపపు ఆలోచనలు చేయరు. పాప కార్యాలు చేయరు. మనిషి చేసే బహిర్- అంతర్ ఆలోచనలు అన్నీ విశ్వ నాథుడికి తెలిసే తీరతాయి. ఇక్కడి శివదృష్టి నుండి ఎవరూ తప్పించుకునే ప్రసక్తి లేదు. అందుచేత ఇక్కడ ఎవ్వరూ అబద్ధాలు ఆడడానికీ, పాపపు పనులు చేయడానికీ భయపడతారు. మనిషిని మనిషి మోసగించలేడు. భోళశంకరుడు అయినా శివుడు మానవ అంతర్యాలను బాగా పరిశీలించగలడు.

కాశీపట్టణం శైవక్షేత్రమే అయినా ఇతర దైవాలకు కొదువలేదు. ఆ సంప్రదాయాలకు విఘాతం లేదు. అయితే దేవాలయంలో కొలువుతీరినది ఏ దేవుడు అయినా, లింగరూపమున శివుడు మాత్రం అక్కడి ఉండి తీరుతాడు. దానికి ఉదాహరణగా, వారణాశిలో గల ఒక హనుమద్దేవాలయంలో, హను మంతునితోపాటు పూజలు అందుకుంటున్న శివలింగాన్ని చూడగలం.



## శివనామాలు శతకోటి ఏ పేరు తలచినా బహుతీపి

వారణాసి క్షేత్రాన్ని దర్శించి, విశ్వనాథుణ్ణి అర్చించే భక్తులకు, శివుడికి ఉండే అనేకానేక నామాలు వినిపిస్తూ ఉంటాయి.

కేదారేశ్వర, అవిముక్తేశ్వర, సోమనాధ, బృహదీశ్వర, విద్యానాథ, బాణేశ్వర, శశిశేఖర, భోలానాథ, వామదేవ, విరూపాక్ష, దినేష, బద్రీనాథ, రామేశ్వర, నాగేశ్వర, కాశీపతి, ఘంటేశ్వర, గిరిజాపతి, పరేష, గంగాధర, కరుణాకర, రాజరాజేశ్వర, త్రిపురారి, అవినాష, కైలాషి, భీమేశ్వర, తారకేశ్వర, భద్రేశ్వర, నర్మదేశ్వర, నిరంజన, భూతనాథ, నందేశ్వర, భవభూతనాథ, అమరనాథ, యోగేశ్వర, సదాగతీ, మహేశ్వర, కైలాసపతి, సదాశివ, విశ్వేశ్వర, విశ్వనాథ, సిద్దేశ్వర, అశుతోష, బక్రేశ్వర, మృత్యుంజయ, దిక్పతి, శంకర, పశుపతి, దేవాదిదేవ, కర్ణమేశ్వర, ఉమాపతి, సర్వానంద, చంద్రశేఖర, చంద్రచూడామణి, ధూర్జటి, త్రిగుణ, నీలకంఠ, చిదానంద, చింతామణి, యమేశ్వర, కపర్ది, వీరభద్ర, నీలలోహిత, కపాలీ, రాజ రాజశేఖర– మొదలైనవి. అన్నీ శివుని పేర్లే.

## 'మహి'మాన్వితమైన మణికర్ణికా ఘట్టమ్

అనేక యుగాల క్రితం, భూమిమీద తీవ్రమైన కరవు వచ్చి, ప్రాణికోటి జీవన విధానాలను ఛిన్నాభిన్నం చేసింది. వర్షాలు లేవు. పంటలు లేవు. దాహార్తి తీర్చడానికి గుక్కెడు నీళ్లు కూడా లేక, ప్రాణకోటి విలవిలలాడిపోయింది. మానవజాతితో సహా, పశుపక్ష్యాదులు, క్రిమికీటకాదులు కోట్ల సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్న తరుణంలో– సృష్టికర్త బ్రహ్మ తీవ్ర విచారానికి లోనయ్యాడు. తాను చేసిన ఈ అపూర్వ సృష్టి, తన కళ్ళ ఎదురుగానే ఇలా అసువులు బాసి ప్రాణ రహిత కళేబరాలుగా మారిపోతుంటే, తట్టుకోలేని చతుర్ముఖుడు, మార్గాంతరానికి అన్వేషణ చేశాడు.

బ్రహ్మదేవుని దృష్టిలో 'రిపుంజయ' మహరాజు మెదిలాడు. సాత్వికుడు, సచ్చరిత్రుడు, సర్వ ప్రాణకోటియందూ సమదృష్టి కలవాడు. తన నైతిక నిష్టతో– అంతర్ శత్రువులను, బహిర్ శత్రువులను రక్తపాతం చిందించకుండానే, జయించగల నేర్పు, ఓర్పు గలవాడు– అయిన 'రిపుంజయ' మహారాజును ఈ ఘోర కరవు పరిస్థితి నుంచి భూలోకవాసులను రక్షించమని కోరాడు సృష్టికర్త బ్రహ్మ. అప్పుడు రిపుంజయ మహారాజు, బ్రహ్మదేవుణ్ణి ఒక కోరిక కోరాడు.

'ఓ సరస్వతీ నాథా... భూమిపై వెలసిన సర్వ దేవతలనూ, దేవుళ్లనూ, కొంతకాలం భూలోకవాసం నుండి వైదొగల మనండి. భూమిపై పరిస్థితులు చక్కబడి, తిరిగి సమృద్ధిగా వానలు కురిసి, పంటలు పండి, ప్రాణికోటికి ఆహారం లభించి అంతా ఆరోగ్యవంతులు అయ్యాక, అప్పుడు తిరిగి దేవుళ్లూ, దేవతలూ ఈ భువిపై తమ తమ స్వస్థానములకు రావచ్చును' అని రిపుంజయుడు కోరాడు. సర్వప్రాణకోటి శ్రేయస్సు కోరి, బ్రహ్మదేవుని సూచన మేరకు భూలోకమందు వెలసిన దేవుళ్లు, దేవతలు భూలోకవాసానికి తాత్కాలికంగా విరామం ఇచ్చారు. అయితే కాశీ క్షేత్రంలో తన నివాసాన్ని వదలి రావడానికి విశ్వనాథుడు మాత్రం అంగీకరించలేదు. తనకు 'అత్యంత ప్రీతిపాత్రం' అయిన కాశీనగరాన్ని, గంగానదిని వదిలి ఉండడం తనకు అసాధ్యం' అని శివదేవుడు బ్రహ్మకి విన్నవించాడు. బ్రహ్మ భూమండలంపై ఉన్న ప్రాణకోటి సంక్షేమం కోసం కొంత కాలం నీవు కాశీ క్షేత్రాన్ని, గంగానదిని వదిలి వుండక తప్పదని శివుడికి పదేపదే చెప్పడం జరిగిందని కొందరు అంటారు.



**త్రివేండ్రంలోని ఆట్టుకాల్ భగవతీ అమ్మవారికి ఇరవై అయిదు లక్షలమంది ఆడవాళ్లే వండి నైవేద్యం పెడతారు. ఈ ఆచారం అక్కడ ఒక్క చోటనే ఉంది.**

# కొండంత భాగ్యం

'తిరుమల.. సేక్రెడ్ ఫుడ్స్ ఆఫ్ గాడ్ పుస్తకానికి బీజం పడింది. ఎప్పుడంటే.. అబ్దుల్ కలాంగారిని మొదటి సారి నేను కలసినప్పుడు. మా మధ్య జరిగిన సంభాషణ అప్పుడాయన రాష్ట్రపతి కాదు, ఒక శాస్త్రవేత్త. నేను కూడా మాలిక్యులర్ బయాలజీస్టుని. ఆ విషయం ఆయనకు తెలుసు. ఇద్దరు శాస్త్రవేత్తల మధ్య ఆధ్యాత్మిక సంభాషణ జరిగింది. అప్పుడాయన నాతో 'ఇదంతా మీరు ప్రచారం చేయాలి. మన ప్రాచీన సంస్కృతి గురించి ప్రజలకు చెప్పాలి. సనాతన ధర్మాన్ని మనం కోల్పోకుండా కాపాడాలి. దానిని అనుసరించేలా చేయాలని అన్నారు.

ఇప్పుడున్న యువతరం, మారుతున్న సాంకేతిక పరిజ్ఞానం... మన ప్రాచీన సాంప్రదాయాలను, సంస్కృతిని మరచిపోయి పాశ్చాత్య నాగరికత మోహంలో పడి పాడైపోయే పరిస్థితి ఉంది. వీరికి మన సంస్కృతి సంప్రదాయాలను తెలియజేయాల్సి ఉంది.

పుస్తకం పూర్తిచేయడానికి రెండేళ్లు పట్టింది. స్వామివారి కైంకర్యంలో నిమగ్నమై... సమయం దొరికినప్పుడల్లా రాస్తూ వచ్చాను. పుస్తక రచనకు ఒక నిర్దుష్టమైన ఎనర్జీ కావాలి. వీటన్నింటికి మించి స్వామివారి అనుగ్రహం ఉంటే తప్ప ఇది సాధ్యం కాదు.

## విగ్రహానికి ప్రసాదం ఎందుకు?

విగ్రహానికి అన్న ప్రసపాదాలు ఎందుకు? విగ్రహం తింటుందా? అనే వితండ వాదానికి ఆగమశాస్త్రం సమాధానం చెబుతోంది. సూర్యకిరణాల వల్ల నీరు ఆవిరిగా మారుతుంది. మళ్లీ మనం అనుభవించడానికే ఆ నీరే వర్షంగా వస్తుంది. ఇది కంటికి కనిపించే ప్రక్రియ కాదు. అదే విధంగా నైవేద్యం పెట్టేటప్పుడు భక్తిని గ్రహించి వరాలుగా స్వామి ప్రసాదిస్తారు. నైవేద్యం స్వామికి సమర్పించిన తర్వాత... ఆ తినుబండారం అమృతతుల్యం అవుతుంది. దానిని భక్తులు స్వీకరించినప్పుడు 'నా సంపూర్ణమైన అనుభవం కలుగుతుంది' అనేది స్వామివారి మాట. ఇదంతా ఆగమశాస్త్రంలో చెప్పినదే. పవిత్ర ప్రసాదాల గురించి నేను రాసిన ఈ తాజా పుస్తకంలో నా సొంత అభిప్రాయాలు ఏవీ లేదు. పూర్తిగా ఆగమ శాస్త్రంలో చెప్పిందే నేను రాశాను. భాష మారింది అంతే.

## బిడ్డలా చూసుకోవాలి...

స్వామివారిని అర్చకుడు ఆరాధించేటప్పుడు తన బిడ్డగా అనుకోవాలి. స్వామివారికి స్నానం చేయించేప్పుడు కూడా గబగబా నీళ్లు పోసేసి ఉక్కిరిబిక్కిరి చేసేయకూడదు. సున్నితంగా వ్యవహరించాలి. రోజంతా నిలబడి ఉన్న స్వామికి ఒళ్లు నొప్పులు లేకుండా బాగా ఒళ్లంతా తాకి.. మర్దన చేసి అభిషేకం చేయాలి. అలాగే నైవేద్యం పెట్టేటప్పుడు గ్రాస ముద్రతో గోరుముద్దలు తినిపించేలా పెట్టాలి.

## ఆయన సంపద ఆయనకు


స్వామివారి ప్రకృతి స్వరూపం ఈ సృష్టి. ఈ ప్రకృతిలో స్వామివారు ఇచ్చిన ధాన్యాలు, గో సంపద, ప్రసాదించే గోకృతం, క్షీరం ఇత్యాదివన్నీ స్వామివారి అనుగ్రహాలే. వీటిని తిరిగి స్వామివారికి సమర్పిస్తున్నాము. నేను సమర్పిస్తున్నాను అని కాకుండా మీరు ప్రసాదించినది తిరిగి మీకు సమర్పించుకొంటున్నాము అనే భావన ఉండాలి.

## ఆగమానుసారమే...

శ్రీవారికి ఎన్నో రకాల నైవేద్యాలు సమర్పిస్తుంటాం. ఇవన్నీ ఆగమశాస్త్ర ప్రకారం మహర్షులు నిర్దేశించినవే. ఇందులో ఇప్పుడు మనం కొన్ని వాడటం లేదు. డాక్టర్లు, న్యూట్రిషనిస్ట్‌లు... ఇప్పుడు మనకు రికమండ్ చేస్తున్న తృణధాన్యాలు అన్నీ కూడా నైవేద్యాలుగా ఆగమంలో ఎన్నడో పేర్కొన్నవే.

స్వామివారికి సుప్రభాతంలో మేలుకొలుపుగా ధారోష్టమైన గోక్షీరం.. అంటే అప్పుడే పిండిన వెచ్చటి పలు నురగతో సహా నైవేద్యం పెడతాం. తరువాత నవనీతం.. అది గొంతులో దిగినప్పుడు జీర్ణ వ్యవస్థ మెరుగుపడుతుంది. అది మొదటి నైవేద్యంగా ఇస్తున్నాం. తరువాత బాలభోగం. స్వామివారికి అభిషేకం అయిన తరువాత పెడతారు. బాలభోగంలో కూడా ముఖ్యంగా మాత్రాన్నం, కేవలం అన్నం, పెరుగు, మీగడ, వెన్న పాలు కొద్దిగా ఉప్పు ఉంటాయి. ఇది స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైనది. దీనిని వెండి

*(తరువాయి 14వ పేజీలో)*





*తిరుపతి అనగానే లడ్డు గుర్తుకొస్తుంది. నిజానికి స్వామి నైవేద్యాల జాబితాలోకి లడ్డు చేరి వందేళ్లు కూడా కాలేదు. క్రీస్తు శకారంభానికే తిరుమలలో వెలసిన స్వామిగా భావించే శ్రీనివాసుడికి వెయ్యేళ్లుగా ఎన్నెన్నో రకాల ప్రసాదాలు సమర్పిస్తున్నారు. దాదాపు యాభై రకాల ప్రసాదాలు వెంకన్న మెనూలో ఉన్నాయి. ఏ వేళకి ఏం పెట్టాలో, ఎంత పెట్టాలో ప్రతిదీ ఆగమశాస్త్రం నిర్దేశించింది. శ్రీవారికి దశాబ్దాలుగా గోరుముద్దలు తినిపిస్తున్న తిరుమల ఆలయ ప్రధాన అర్చకుడు ఏవీ రమణ దీక్షితులు తన అనుభవాలను, అనుభూతులను మేళవించి 'తిరుమల : సేక్రెడ్ ఫుడ్స్ ఆఫ్ గాడ్' పేరుతో పుస్తకం రాశారు*

## సమారాధనకు తిరుపతి లడ్డు



తిరుమలకు వచ్చి వెనక్కి వెళ్లిన తరువాత భక్తులు తమ ఇళ్లలో సమారాధన అని ఒక కార్యక్రమం గతంలో చేసేవారు. చుట్టుపక్కల బంధువులు, స్నేహితులను పిలిచి భోజనాలు పెట్టి స్వామివారి ప్రసాదాలను అందజేసేవారు. తిరుమల అన్నప్రసాదాలు ఒకటి రెండు రోజులకు మించి ఉండవు. చెడిపోతాయి. ఎక్కువ కాలం నిలువ ఉండే ప్రసాదం అవసరమైంది. ఈ ప్రక్రియలోనే తొలుత బూందీ, ఆతరువాత లడ్డూలు వచ్చాయి.



## శ్రీవారు విరాగమూర్తి

ఆలయ నిర్మాణం అనేది చారిత్రక ఆధారాలతో తెలుస్తుంది. కానీ స్వామి వారి మూల విరాట్ చరిత్రకు అందనిది. చారిత్రక ఆధారాల్లో ద్రావిడ (తమిళ) భాషలో మొట్టమొదటి కావ్యం 'తొల్‌కాప్యం'. అందులో ఒకటో శతాబ్దంలో తమిళభాషలో మాట్లాడే దేశానికి ఎల్లలుగా దక్షిణం వైపున కన్యాకుమారి, ఉత్తరం వైపు వేంకటాచలంగా పేర్కొన్నారు. ఆ కావ్యంలో వేంకటాచలం పర్వతాలను, అందులోని జల పాతాలను, పర్వత శ్రేణుల సౌందర్యాన్ని వర్ణించడంతోపాటు ఈ గిరుల్లో పొడవైన మహావిష్ణువు విగ్రహం ఉందని, దానిని దర్శించడానికి భక్తులు వస్తున్నారని తెలియజేశారు. అంటే ఒకటో శతాబ్దిలోనే స్వామివారు ప్రబలంగా ఉన్నారు. కాబట్టి స్వామివారి మూల విరాట్ మన ఊహకు అందనంత ప్రాచీనమైనది. స్వామివారి మూలవిరాట్ స్వయం భక్తమనేది ఆగమ శాస్త్రం చెబుతోంది. శిల్పశాస్త్రంలో ఎన్నో రకాల భంగిమలు, ఎన్నో రకాల మూలవిరాట్ విగ్రహాల గురించిన వివరణ ఉంది. వీటన్నింటిలో ఏ కోవకూ చెందని భంగిమలతో స్వామివారి మూల విరాట్ ఉంది. చాలా సూక్ష్మంగా పరీక్షించినప్పుడు వైకుంఠ హస్తం, కఠి హస్తంలో ఉన్న వేళ్ల భంగిమ చాలా విచిత్రంగా ఉంటుంది. ఇది కాక స్వామివారు అతి దుర్గమమైన అరణ్యంలో పర్వతాల నడుమ సామాన్య మానవులకు అందుబాటులో లేని, చేరుకోలేని క్లిష్టమైన ప్రదేశంలో ఉన్నారు. ఇక్కడ స్వామి అవతరణ ఒక విచిత్రమైన ప్రక్రియ. స్వామిని విరాగమూర్తి అంటారు. ఆగమశాస్త్రం ప్రకారం దేవి విగ్రహం లేకుండా, పరివార దేవతలు లేకుండా, అతి దుర్గమమైన ప్రదేశంలో వెలియడంతోనే విరాగమూర్తి అన్నారు. తపోధనులు, యక్షులు, కిన్నెరులు, సిద్ధులు, దేవతలు, దేవతాగణాలు మాత్రమే దర్శించుకొని యోగశక్తినీ, దివ్యమైన జ్ఞానాన్నీ పొందడానికి మాత్రమే వెలసిన స్వామి సన్నిధి అది. సామాన్య మానవులు లౌకికమైన కోరికలతో వచ్చి దర్శించుకొని వెళ్లేది కాదు. అయితే ఆ తరువాత తరువాత ఎన్నో పరిణామాలు జరిగాయి. స్వామి వారి వక్షస్థలంలో మహాలక్ష్మిని ప్రతిష్టించడం, అతి అరుదైన విశేషమైన వీరలక్ష్మి ప్రతిమను ప్రతిష్టించడం... ఇవన్నీ తరువాతి పరిణామాలు.

(13వ పేజీ తరువాయి) గంగాళంలో వేదికమీద పెట్టి కులశేఖర పడి లోపల నైవేద్యంగా పెడతాం. మిగిలిన ప్రసాదాలన్నీ కులశేఖరపడి వెలుపలే కృత్యాన్నం, పొంగలి, చింతపండు పులిహోర, కదంబం, బెల్లపు పొంగలి, ఇవన్నీ కూడా స్వామివారి నైవేద్యానికి అర్హమైన ప్రసాదాలు.

## బిగ్ బ్యాంగ్ థియరీ

భూత, భవిష్యత్, వర్తమాన కాలాల్లో ఇటువంటి స్వామివారు ఎక్కడా లేరు. ఈ భూమండలంలోనే కాకుండా బ్రహ్మాండంలో కూడా ఎక్కడా ఇలాంటి పవిత్రమైన ప్రదేశం లేదని పురాణాలు చెబుతున్నాయి. బ్రహ్మాండం అనే మాట గురించి వివరించాలి. బిగ్ బ్యాంగ్ థియరీ గురించి మనకు తెలుసు. తొలిలో ఒకే ఒక్క పదార్థం ఉండేదని, అది భారీ విస్ఫోటనంతో ముక్కలై అతి వేగంతో వ్యాపిస్తోందని, 'నక్షత్రమండలాలు, బ్లాక్ హోల్స్, మన సౌరకుటుంబం' సహా ఇలా ఏర్పడినవే అని ఈ సిద్ధాంతం చెబుతోంది. స్టీఫెన్ హ్యాకింగ్స్ ఏమంటారంటే, 'విస్ఫోటనం అనంతరం చెల్లాచెదురైన పదార్థ శకలాలు వేగాన్ని కోల్పోయినప్పుడు తిరిగి ఒకే ఒక్క పదార్థంగా కలసిపోతాయని'. మన పురాతన శాస్త్రాలు మనకు ఎన్నడో చెప్పిన విషయాలే ఇవి. బ్రహ్మాండం బద్దలవడం అనే మాట పుట్టిందే దీనిలోంచి సృష్టించేదీ ఆయనే. తనలో లయం చేసుకునేదీ ఆయనే. ఇదే బిగ్ బ్యాంగ్ థియరీకి మూలం. ఇది నేను చెబుతున్నది కాదు. ఆగమ శాస్త్రం ఎన్నడో చెప్పిన సత్యం.

## విశ్వవిఖ్యాత దైవం వేంకటేశ్వరుడు!

### -వేంకటేశ సమోదేవో నాస్తి నాస్తి మహీతలే-

వేంకటేశ్వరుని వంటి దైవం విశ్వంలోనే లేదు. ఆయన స్వయంభవుడు! ఆ విశ్వరూపాన్ని యే శిల్పీ శిల్పీకరించలేదు. ఏ రసోత్పత్తీ ఆ సహజ, శృంగార, సింగార విగ్రహాన్ని సుందరీకరించలేదు.

పిడికిడంత నడుము కలవాడు పిరుదుల వరకూ ఆయన శిరోజనములు జారి ఉంటాయ్. విగ్రహం వెనుక స్వేద బిందువులు ముత్యముల వలె మెరుస్తూనే ఉంటాయ్. ప్రత్యేక వైఖానస సాంప్రదాయ అర్చకులకు గానీ, గర్భగుడిలోని ఆ అర్చామూర్తి శిరోజములను తాకే అర్హత లేదు. ఆయన శిరోజ భూషణుడు! శిరోజాలను సమర్పించేవారికే సమస్త శుభాలను కూరుస్తాడు, కోరికలను నెరవేరుస్తాడు. భక్తులు సమర్పించే ఆయనకు కోటానుకోట్ల ధనం కూరుస్తుంది. ప్రతిగా ఆయన అనుగ్రహించి కోటానుకోట్ల ధన, సంపదలననుగ్రహిస్తున్నాడు. శిరోజాల నివ్వడమంటే ఆయన సర్వ సమర్పణం చేయడమే! తన్నుతాను సమర్పించుకోవడమే!

*Compliments from*

**Sri Krishna Bhat**

When you come to
Holy Pilgrimage Centre Tirupati & Tirumala

**WOOD SIDE ANNEXE**

Opp. to Govindarajulu Temple, 20. E.car Street, Tirupathi.

**WOODSIDE**
**HOTEL WOODSIDE**

E.Car Street, Tirupathi. Ph : 2284464

**ప్రసాదాల్లో వాడే దినుసులన్నీ కూడా మనిషిలోని సాత్వికమైన గుణాలను పెంపొందించే విధంగా ఉంటాయి. ఉల్లి, వెల్లుల్లి, మిరప, మసాలా దినుసులు... ఇవన్నీ మనిషిలో రజోగుణాన్ని పెంచుతాయి. భక్తికి ఒక ఆధ్యాత్మిక గుణాన్ని పెంపొందించే విధంగా మహర్షులు ఈ ప్రసాదాలను రూపొందించారు.**
**వీటిని స్వామివారికి నైవేద్యంగా సమర్పించి వాటిని భక్తులకు పంచితే... దీనివల్ల వారిలో రజో, తమో గుణాలు తొలగి తపోగుణం పెరుగుతుంది.**

### మానుష రూపేణా

మానవులు ఏ సమయంలో ఆహారాలు స్వీకరిస్తారో అదే సమయంలో దేవుడికి నైవేద్యాలకు ఎందుకు పెడతారు అని కొందరి సందేహం. ఒక మహత్తరమైన శక్తిని సామాన్య మానవులకు అందుబాటులోకి తేవడానికి ఒక రూపం కల్పించాలి. ఆ రూపం ఎలా ఉండాలి. సామాన్య మానవులు భయపడేలా ఉండకూడదు. వారికి పరిచయమైన రూపంగా ఉండాలి. కాబట్టి మానవ రూపం ఇచ్చారు మహర్షులు. స్వామివారికి మానవ రూపం వల్ల, మనకు ఏది ఇష్టమో, ఎలా ఉండాలని మనం ఆశపడుతామో అలాగే స్వామివారికి సమర్పించుకుంటాం. మనకు ఇష్టమైన పట్టుపీతాంబరాలు, నవరత్న ఆభరణాలు ఇవన్నీ కూడా స్వామివారికి సమర్పించుకుంటాం.

### లడ్డూ కొత్త ప్రసాదమే

స్వామికి వెయ్యేళ్ల నుంచీ ప్రసాదాలు సమర్పిస్తున్నట్లు ఆధారాలు ఉన్నాయి. లడ్డూ నైవేద్యం మాత్రం ఈ మధ్య ఏర్పడింది. వంద సంవత్సరాలకు ముందు స్వామికి నైవేద్యంగా బెల్లంతో బూందీ చేసి నివేదించేవారు. తరువాత చక్కెరతో చేసే లడ్డూలు వినియోగంలోకి వచ్చాయి. వడ, అప్పం, దోసె, ఇవన్నీ కూడా ఆగమశాస్త్రంలో చెప్పిన పణ్యారాలు. ఇంతకు ముందు 'మనోహరం' అనే ప్రసాదం కూడా ఉండేది. కాలానుగుణంగా కొన్ని అదనపు ప్రసాదాలు వస్తుంటాయి. ప్రసాదాలు తయారు చేసే పద్ధతి, ఏ కట్టెలు వాడాలో కూడా ఆగమ శాస్త్రం చాలా స్పష్టంగా పేర్కొన్నది. అయితే తిరుమల ఆలయంలో ఇవన్నీ ఇప్పుడు ఇలాగే లేవు. కాలాన్ని అనుసరించి కొన్ని మార్పులు చేయాల్సి వచ్చింది. ఈ మార్పులు స్వల్పమైనవే. దాదాపుగా ఆగమశాస్త్రానుసారమే జరుగుతూ వుంటాయి.

– ఆంధ్రజ్యోతికు కృతజ్ఞతలతో

*We Provide your comfortable Stay and Tasty Food Hospitality*

b-d

*Bhimas Deluxe Hotel*

(PROPRIETORS BHIMAS HOTELS LIMITED)

34-38, G.Car Street (Near Railway Station),
TIRUPATI - 517 501 (A.P.)
Phone : 0877-2225521, 6669199, Fax : 2225471
Website : www.bhimasdeluxehotels.com
E-mail : bhimasdeluxe@rediffmail.com

## అక్షరాక్షతలు:

# భారతీయులకు రాజభక్తే తప్ప దేశభక్తి అలవడలేదు!

గత వెయ్యి సంవత్సరాల భారత దేశ చరిత్రను అధ్యాయనం చేస్తే, భారతీయులకి రాజభక్తే కాని దేశభక్తి అలవడలేదని నిరూపణ అవుతుంది. నిరూపణ అని ఎందుకు రాయవలసి వచ్చిందంటే, ముస్లింలు భారత దేశాన్ని ఆక్రమించి ఢిల్లీ సింహాసనంపై కూర్చుంటే వారికి రాజభక్తి ప్రకటించి దేశపాలనకి వారికి అన్ని విధాలా సహకరించారు. ముస్లిములను తన్నితగిలి బ్రిటిషువారు ఢిల్లీ సింహాసనంపై తిష్టవేస్తే, తిరిగి వారి పరిపాలనకి సహకరిస్తూ, మన రాజభక్తిని ప్రదర్శించాం. అంతేకాదు, కొన్ని ప్రాంతాలు డచ్చివారు, కొన్ని ప్రాంతాలు ఫ్రెంచివారు, కొన్ని ప్రాంతాలను పోర్చుగ్రీసు వారు ఆక్రమించుకొని, అక్కడ సింహాసనం ఎక్కి కూర్చుంటే వారినీ భారతీయులు రాజభక్తితో పూజించారు. వీరంతా వందల సంవత్సరాలు మన దేశాన్ని పరిపాలించినా 'మా దేశాన్ని పరిపాలించడానికి మీరెవరు?' అని ప్రశ్నించే దేశభక్తుడు ఎవరూ లేరు. సింహాసనంపై ఎవరు అధిష్టిస్తే వారినే భక్తి ప్రపత్తులతో భారతీయులు పూజించారు. ఈ చరిత్ర అధ్యయనం చేసినవారికి భారతీయులకి దేశభక్తి అలవడలేదని నిర్ధారణ అయింది.

భారతీయులది హిందూమతం అయినా కొన్ని వందల సంవత్సరాలు ఢిల్లీ సింహాసనంపై అధిష్టించినవారంతా పరాయి మతస్తులు అవడం వలన భారతదేశంలో హిందూ మతం వన్నె తగ్గింది. రాజభక్తి ఉత్తమ సాంప్రదాయం అని భావించే భారతీయులు ఢిల్లీ పరిపాలకులు హిందూమతాన్ని కించపరిచే ప్రచారం, చర్యలు చేపట్టినవారిని ఎదిరించడానికి భారతీయులకు రాజభక్తి అడ్డువచ్చింది. మహా భారతంలో 'ద్రౌపతీ వస్త్రాపహరణం' జరుగుతున్ననూ పాండవులు రాజభక్తితో తలవంచుకొని వుండిపోయారు కాని, భార్యకి జరుగుతున్న అవమానాన్ని ఎదిరించ లేదు. అదే విధంగా భారతదేశంలో మన పవిత్ర దేవాలయాల్ని ఢిల్లీ సుల్తాన్లు ధ్వంసం చేసిననూ హిందువులంతా రాజభక్తితో ఎదిరించడం మానుకున్నారు. హిందూమతాన్ని, హిందూ సాంప్రదాయాల్నీ, ఆచార వ్యవహారాల్నీ ఢిల్లీ పరిపాలకులు కించపరిచే చర్యలు చేపట్టిననూ, రాజ ప్రాపకాన్ని ఆశించి మౌనం వహిస్తూ వచ్చారు. క్రిస్టియన్ దేశాలలో క్రిస్టియన్ మతాన్ని కించపరిచే చర్యలు ఎక్కడా సాగవు. ముస్లిం దేశాలలో ముస్లిం మతాన్ని కించపరిచే చర్యలు ఏవీ సాగవు. కాని హిందూ దేశంలో మాత్రం హిందూమతాన్ని కించపరిచే చర్యలు నిరాఘాటంగా సాగిపోతూ వుంటాయి. అయినా హిందువులు వాటిని పట్టించుకోరు. క్రిస్టియన్ దేశాలలో బైబిల్ గ్రంథాల్ను రోడ్డుపై తగులబెట్టిన సంఘటనలు కాని జరిగినట్లు మనం పత్రికలలో చదువలేదు. కాని భారతదేశంలో మాత్రం రామాయణం, భగవద్గీత, మనుస్మృతుల వంటి పవిత్ర గ్రంథాల్ని కొన్ని వర్గాలు తగులబెట్టినట్లు పత్రికలలో చదువుతూ వుంటాం. అయినా వాటిని హిందువులు అంతగా పట్టించుకోరు. ఎందుకంటే కొన్ని వందల సంవత్సరాలు ఢిల్లీ సింహాసనంపై అధిష్టించిన రాజాధినేతలు ఎవరూ హిందువులు కారు, వారు హిందూ మతాన్ని కించపరుస్తూ వచ్చారు కనుక, వారి ప్రాకాన్ని ఆశించిన భారతీయ రాజభక్తులకి కూడా హిందూమతాన్ని కించపరచడం అలవాటయిపోయింది. తరతరాల నుంచీ భారతదేశంలో మసీదుల్ని, చర్చిల్ని కాపాడడంలో వున్న ఆసక్తి, దేవాలయాల్ని కాపాడడంలో హిందువులకి లేదు. భారతీయులు విచిత్ర ప్రజలు! ప్రపంచంలో ఏ దేశంలో నయినా మెజారిటీ వర్గాల అభిమానాన్ని పొందడానికి, సహకారాల్ని పొందడానికి మైనారిటీ వర్గాలు నిరంతరం తాపత్రయ పడుతూ వుంటాయ్. కానీ భారతదేశంలో ఈ పద్ధతి తిరకాసుగా వుంటుంది.

మహాత్మాగాంధీ భారతీయ రంగంపై ఉదయించాక భారతీయులకు దేశభక్తిని అలవర్చారు. అలాగే మన హిందూమతంపైనా, మన ఆచార వ్యవహారాలపట్ల, మన సాంప్రదాయాలపట్ల మనకి గౌరవం పెరగడానికి మరొక మహనీయుడు ఎవరో అవతారమెత్తవలసి వున్నది. ఆ శుభాగమనానికి ఎదురుచూస్తూ వుండాలి.

అంతవఅకూ ఎక్కడి దొంగలు అక్కడికే అన్నట్లు శ్రీగురజాడవారి అక్షతల లేఖ సాగింది. చక్కని భావాల్ను పొసగింపచేశారు. అందరూ భారతీయులమే! అందరూ ఒక్కటేనన్న భావం ఏర్పడితేనేగాని భారతమాతకు కలిగే క్షోభకు ఉపశమనం కలుగదు. అందరు ముస్లిములూ చెడు భావకులు కారు. అందరూ హిందువులూ దేశభక్తులు కారు.

**– గురజాడ సూర్యనారాయణ మూర్తి**


Beautiful City - Beautiful Hotel



DO NOT MISS

Foreverar your Serivice in the Heart of Visakhaparnam

HOTEL Daspalla

Suryabagh, Visakhapatna - 520 020, A.P., India.
Ph : 2564825 (6 Lines), 2563141 (4 Lines), Fax : 91-0891-2562043
E-mail : dspvizag1@rediffmail.com, Visit us at : www.daspallahotels.com
Call National Toll Free No. : 1800-425-4225


# సాంప్రదాయాలను ఎద్దేవా చేయడం సమంజసం కాదు!

'భారతదేశమా! నా భాగ్యమెట్లున్నదో– నన్నసందేహం'– ఈ మధ్య తరచూ కలుగుతూ వస్తున్నది. ఋషిముఖంగా సనాతన ధర్మం పుట్టింది. కాబట్టే భారతదేశం, సంస్కృతీ, సాంప్రదాయములు ప్రపంచ దేశాల్లోని భారతీయుల్లో కూడా అడుగంటలేదు. అమెరికాలో ఉన్నపుడు, అక్కడ ప్రసారమవుతున్న 'జీ.టి.వి.'లో జూలై 21న ప్రాతః సమాయన ప్రసారమైన కార్యక్రమంలో ఒక అమెరికన్ బాలిక భగవద్గీతను శబ్దార్థ సహితంగా ప్రవచించింది; గురువుగారు చెప్పిన శ్లోకం రామాయణంలోనిది కాదనీ, భగవద్గీతలోనిదనీ, సందర్భ శుద్ధిని కూడా విశ్లేషించి చెప్పింది. గీర్వాణ భాషా దురంధరులు కూడా అంత చక్కగా వివరిస్తూ, పద ఉచ్చారనం చేయలేరనే భావించాను. కానీ మనవారు మాత్రం మన వేదాలనూ, ఉపనిషత్గ్రంథాలను, రామాయణ, భారత, భాగవతాది, ద్వాదశ పురాణాలను మరువడమే గాకుండా, వాటి పేరులను కూడా మననం చేసుకోవడం లేదు. సంస్కృతీ, సాంప్రదాయము లనెడివి అంతరించిపోతున్నాయ్. అమెరికా సంయుక్త రాష్ట్రములలోనే కాదు, భారతదేశంలో కూడా కట్టూబొట్టూ విడిచిపెట్టేస్తున్నారు. ఆడామగా తేడా తెలియకుండా కత్తిరింపబడిన శిరోజాలూ, తొడల వరకూ నిక్కరులూ, పొట్టి చేతుల చొక్కాలతో లింగభేదము తెలియకుండా ఉంటున్నారు.

'యూ– యూ! అంటూ మాతృభాషను సహితమూ మరిచిపోతూండడం, మరిచిపోవడానికి ప్రయత్నిస్తూండటం క్షమార్హమవుతుందా? తమ తమ స్వార్థ చింతనలతో, తమ పెద్దలు తమకు అందించిన భాషా సంస్కృతులను తరువాత తరాలవారికి అందించే బాధ్యత వారు గ్రహిస్తున్నారా?

# అమ్మా! అని పిలుచుకోవడంలో ఎంతటి కమ్మదనం ఉందమ్మా

మాతృమూర్తిపై ప్రేమ ఎవరికి ఉండదంటారేమో? ఉంటుంది. కానీ? ఐ. వరప్రసాదరెడ్డికుంటే ప్రేమ అమేయమైనది, అపూర్వమైనది! ఆయన అత్యున్నత వాత్సల్య భావంతో, పది సంవత్సరాల క్రితం వెలువరించిన ప్రేమామృత లేఖనం ఇప్పటికినీ మీగడా పంచదార కలిపినంత రుచ్యంగా ఉంటుంది. నేను అతిశయోక్తిగా అన్నానని అనుకుంటున్నారేమో! మీరే చదవండి చరితార్థులు కండి!



నవంబరు 17, అది అందరూ అనుకొనే నా జన్మదినం మాత్రమే కాదు; అది అమ్మ నాకు జన్మనిచ్చిన సుదినం. ఈ విధంగా గుర్తుంచుకోవడమే నాకిష్టం!

అమ్మా, నా బాల్యం, నీ ఒడిలో సేదతీరని పసితనం- మరల వస్తే ఎంత బాగుండును! నీవు తినిపించిన గోరుముద్దలూ, నీవు వినిపించిన ప్రహ్లాదుడి కథా, గజేంద్ర మోక్షమూ, మిత్రలాభ, మిత్రభేద కథలూ, భర్తృహరి సుభాషితాలూ- అవన్నీ నా హృదయంలో నిలిచిపోయిన మధురస్మృతులు.

అమ్మా ఆకలేసినపుడు అన్నపూర్ణవి!
భయమేసినపుడు ధైర్యలక్ష్మివి!
అక్షరాలు దిద్దించేటపుడు సరస్వతివి!



సందేహం బాధించినపుడు మార్గదర్శివి!
ఓటమి క్రుంగదీసినపుడు చుక్కానివి!
తలిస్తే పలికే ఆప్తదైవానివి!
ఆదమరిస్తే క్షమాపూర్వక త్యాగానివి!



ఈ లౌకిక ప్రపంచంలో, గణాంకా లాధారంగా
ప్రాధాన్యతలు నిర్ణయించే మేధోసమూహంలో-
ఏ కొద్ది విజయం నేను సాధించినా- నా కష్టం ఫలించిందంటారు!
నీ ఆశీర్వాదం ఫలించిందని యీ సమాజం గుర్తించాలి!


నాకు ఎవరు ఏ ఘనకీర్తి కట్టపెట్టినా, ఏ పద్మభూషణం అమర్చినా
అది నా కార్యదక్షత అనేవారు!
అది నీ రక్తం ప్రసాదించిన ప్రతిభ- చైతన్యం
అని అందరూ గుర్తించాలి!

కళాభిమానినని నా అభిరుచులను పొగిడేవారు
అది నీవు పెంచిన సంస్కారపరిణామమని గుర్తించాలి!

సాంఘిక కార్యక్రమానికి చేయూతనిస్తే
నా వ్యక్తిత్వానికి, సామాజిక స్పృహకు నీరాజనాలు పలికేవారు
అది నీవు గరపిన పరోపకార చింతనేనని గుర్తించాలి!

నియమబద్ధ జీవితాన్ని నేను కొనసాగించడానికి ప్రేరణ
బాల్యంలో నీవు వినిపించిన పురాణేతిహాసాలని అందరికీ తెలియాలి!

**అమ్మా,** పరుగులెత్తే కాలంతో పోటీపడుతూ, దైనందిన జీవనంలోని ఒత్తిళ్లతో నలిగిపోతూ నీతో తగినంత విరామం, ఆహ్లాద సమయం గడపలేని నా అశక్తతకు వేదన పడుతున్నాను. కానీ గతించిపోయిన కాలాన్ని తిరిగి తీసుకురాగలనా?




నీతో గడపవలసిన అమృతకాలాన్ని పోగొట్టుకొని నేను నా బాల్యాన్ని నెమరువేసుకోగలనే కానీ-
బాల్యంనాటి సాన్నిహిత్యాన్ని తిరిగి పొందగలనా?
కాలం పునరావృతం కాదు- కానీ జ్ఞాపకాలు ఎప్పటికీ సజీవమే!
అమ్మకు కృతజ్ఞతలూ- క్షమాపణలూ వుండవేమో- కానీ, కొడుకుకి అది చెప్పుకునే బాధ్యత వుంటుంది!

అందుకే యీ దినం 'నా జన్మదినం'గా కాకుండా
నీవు 'జన్మనిచ్చిన దినం'గా మలచుకుని- గతం తలచుకుని-
నీకు 'మాతృవందనం' చేసుకుంటున్నాను అన్నాడా సుపుత్రుడు

అమ్మా నీవే నేను - నేనే నీవు!
నేను నీలోని అంతర్భాగానిని!
నీవు నాలోని అంతర్వాహినివి!!

నీ వర ప్రసాద్



# రైతు జనబాంధవుడు ఆచార్య రంగా

ఆచార్య ఎన్‌జి రంగాగా ప్రసిద్ధులైన గోగినేని రంగనాయకులు రైతు జనబాంధవుడు. పార్లమెంటేరియన్‌గా అఖిల భారత ఖ్యాతి గడించారు. స్వాతంత్ర సమరయోధులుగా, కిసాన్ ఉద్యమ నాయకుడిగా, వ్యవసాయ రంగ భవితవ్యాన్ని తీర్చిదిద్దిన దార్శనికునిగా, రైతు పితామహునిగా ఆయనకు పేరు. తొమ్మిదిమార్లు లోక్‌సభకు ఎన్నికై సుదీర్ఘ రాజకీయ జీవితానుభవం గడించారు. విదేశాలలో ఉన్నత విద్యనభ్యసించినా మాతృదేశంలో ప్రజాసేవకు అంకితమయ్యారు. 6 దఫాలు లోక్‌సభకు ఎన్నికై సుదీర్ఘానుభవంతో పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మగా నిలిచారు. ప్రతిపక్షంలోను, అధికార పక్షంలోను హుందాగా వ్యవహరించి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా గుర్తింపు పొందారు. 1962-70 వరకు ప్రతిపక్షంలో హుందాగా వ్యవహరించి ఇందిరాగాంధీ ప్రశంస లందుకున్నారు. తిరిగి 1980లో కాంగ్రెస్‌లో చేరి 1991 వరకు కొనసాగారు.

గుంటూరు జిల్లా నిడుబ్రోలులో 1900 సం. నవంబరు 7న జన్మించిన రంగనాయకులు గుంటూరు ఎసి కాలేజీలో డిగ్రీ చదివారు. 1926లో ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుండి ఎకనామిక్స్‌లో బి.లిట్ చేశారు. స్వదేశానికి తిరిగి వచ్చిన తర్వాత మదరాసు పచ్చయప్ప కళాశాలలో ఎకనామిక్స్‌లో ప్రొఫెసర్‌గా చేరారు.

1930లో గాంధీజీ స్వాతంత్రోద్యమ శంఖారావానికి ఆకర్షితులై 1933లో రైతు సత్యాగ్రహాన్ని నడిపారు. కిసాన్ కాంగ్రెస్ పార్టీని 1936లో స్థాపించారు. రైతు- కూలీ వ్యవస్థగల ప్రజాస్వామ్యం స్థాపించాలని గాంధీజీతో చారిత్రాత్మక మంతనాలు జరిపారు. ఆ చర్చలను ఆయన Bapu Blesses అనే ఆంగ్ల గ్రంథంలో పొందుపరిచారు. International Federation of Agricultural Producers సంస్థ స్థాపించిన ఆద్యులలో రంగా ఒకరు. 1946లో కోపన్‌హాగన్‌లో జరిగిన అంతర్జాతీయ సదస్సుకు FAO పిలుపు మేరకు వెళ్లి రైతు సమస్యలను వివరించారు. 1948లో కామన్వెల్తు పార్లమెంటరీ సమావేశాలు ILO ఆధ్వర్యంలో శాన్‌ఫ్రాన్సిస్కోలో హాజరయ్యారు. ఎక్కడ అంతర్జాతీయ సదస్సులు జరిగినా ఆయనను మన దేశ ప్రతినిధిగా ప్రభుత్వం పంపింది.

తొలి భారతీయ గవర్నర్ జనరల్‌గా పనిచేసిన రాజాజీతో కలిసి స్వతంత్ర పార్టీ స్థాపించారు. ఆ పార్టీ తొలి స్థాపకాధ్యక్షులయ్యారు. దశాబ్దికాలం ఆ పార్టీని పర్యవేక్షించారు. 1962లో పార్లమెంటులో 25 స్థానాలతో స్వతంత్ర పార్టీ పటిష్టమైన ప్రతిపక్షంగా వ్యవహరించింది. ఇందిరాగాంధీ సూచన మేరకు ఆయన 1972లో తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. 6 దశాబ్దాల పార్లమెంటరీ జీవితం గడిపారు.

ప్రతిపక్షనేతగా తనదైన గంభీరశైలిలో తన వాగ్ధాటితో విషయభరితంగా విమర్శనాస్త్రాలు గుప్పించి భారత ప్రధాని పండిత నెహ్రూ ప్రశంసలందుకున్నారు. బడ్జెట్ ప్రతిపాదనలు విమర్శించినా, రైతు సమస్యల పట్ల ప్రభుత్వ ధోరణిని నిరసించినా ఆయన సూచనలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకొనేది. రంగా, భారతీ రంగా దంపతులు అవిశ్రాంతంగా ప్రజాసేవలో పేరు గడించారు.

అత్యుత్తమ ఆర్థిక శాస్త్రవేత్తగా పార్లమెంటేరియన్‌గా ఆయనకు ఆయనే సాటి, తాను నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి రైతు పక్షపాతిగా నిలిచారు. కేంద్రంలో మంత్రి పదవులకంటే ప్రతిపక్షస్థానమే ఆయనకిష్టం. హేమాహేమీలైన ఆనాటి ప్రతిపక్ష నాయకులతో మైత్రి బంధం కలిగి రంగా వ్యూహాత్మక రచనలు చేశారు. 1930-1991 వరకు ఆయన పార్లమెంటేరియన్‌గా ప్రజా సమస్యలకు పార్లమెంట్‌లో అద్దం పట్టారు. విద్యావేత్తగా, ప్రొఫెసర్‌గా ఆయనపై నెహ్రూకు ఎంతో గౌరవం, వ్యవసాయ రంగానికి ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ఆచార్య రంగా విశ్వవిద్యాలయం అని నామకరణం చేశారు. 60 సంవత్సరాలపాటు పార్లమెంట్ సభ్యులుగా వ్యవహరించిన రంగా పేరు 'గిన్నిస్ ఆఫ్ వరల్డ్ రికార్డ్'లో గౌరవం సంపాదించింది. Indian Council for Agricultural Reseasrch ICAR వారు 2001లో ఎన్‌జి రంగా పేర ఆదర్శ వ్యవసాయ రైతుకు అవార్డు ఏటా యిచ్చే పథకాన్ని అమలు చేశారు. భారత ప్రభుత్వం రంగా స్మారక తపాళా బిళ్ళను 2001లో విడుదల చేసింది. రాష్ట్రపతి చేతులమీదుగా రంగా 1991లో పద్మవిభూషణ్ అందుకొన్నారు.

సహధర్మచారిణిగా భారతీ రంగా భర్తకు చేదోడువాదోడుగా నిర్మాణాత్మక కార్యకలాపాలలో సహకరించారు. రంగా 1995 జూన్ 9వ తేదీ నిడుబ్రోలులో తమ స్వగృహంలో కన్నుమూశారు. శిష్యులు చాలామందిని రంగా రాజకీయాలలో వృద్ధిలోకి తెచ్చారు. ఆయన భావజాలం పట్ల ఆకర్షితులై రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వారంతా రంగా అడుగుజాడలలో పయనించారు. రైతు జనబాంధవుడు రంగా అని సార్థక నామధేయుడయ్యాడు.

1962లో జరిగిన ఎన్నికలలో ఆయన స్వతంత్ర పార్టీ తరఫున పార్లమెంటుకు ఎన్నికయ్యారు. ప్రతిపక్ష స్థానంలో ఆయనపై గురుతర బాధ్యత ఏర్పడింది. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావలసిన బాధ్యత ఏర్పడింది., రామమనోహర్ లోహియా, మసానీ వంటి ప్రతిపక్ష నాయకులు రంగా సహచరులు. 1964లో నెహ్రూ పరమపదించిన తర్వాత లాల్‌బహదూర్ శాస్త్రి హయాంలో రంగా ప్రజాస్వామ్య బద్ధమైన ప్రతిపక్షనేతగా వ్యవహరించారు. తాను నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ప్రభుత్వానికి తగు సూచనలు, సలహాలు అందించారు. స్వతంత్ర పార్టీకి 10 సం॥లు అధ్యక్షులుగా ఉన్నారు.

ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ప్రభుత్వాలలోనూ రంగా పార్లమెంట్‌లో సీనియర్ పార్టీ నాయకుడిగా జాతీయస్థాయి నాయకుడుగా గుర్తింపు పొందారు. పార్లమెంటరీ కమిటీలలో సభ్యుడిగా, అధ్యక్షుడిగా ప్రభుత్వానికి తగిన సలహాలందించారు. పార్లమెంటరీ ప్రతినిధుల నాయకుడిగా విదేశాలలో విస్తృతంగా పర్యటించి భారత సౌహార్దతను ప్రకటించారు. అనేక గ్రంథాలు రచించారు. ఆదర్శరైతుగా నిలిచారు. గాంధేయ సిద్ధాంతాలను నమ్మిన నాయకుడు రంగా. ఖద్దరు వస్త్రధారణ స్వచ్ఛమైన రాజకీయ జీవితం గడపం ద్వారా ఆయన ఎందరినో ప్రభావితం చేశారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఎకనామిస్ట్‌గా ప్రత్యేకించి అగ్రికల్చరల్ ఎకనమిస్ట్‌గా ఆయనకు మంచి పేరు ప్రఖ్యాతులు సిద్ధించాయ్. ఆచార్య రంగా చిరస్మరణీయుడు.

*Lovely Stay at Holy Tirupathi* *The Gateway of Lord Balaji*

**HOTEL MAYURA**

**204, 209, T.P. Area, Tirupati - 517 501 (A.P.)**
**(Opposite Bus Station)**
**Phone : 0877-2225925, 2225251, Fax : 0877-2225911**
**e-mail : mayurahotels@yahoo.co.in, Grams :**

# అసలు సిసలు ఆంధ్రభాషాభిమాని శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి



'మొదట మనం ఆంధ్రులం. తరువాత భారతీయులం. ఇంత సుస్పష్టమైన ఈ విషయం కొందరిప్పుడు తికమకలు చేస్తున్నారు. అనుమానాలు కలిగిస్తున్నారు. అపనమ్మకాలు పుట్టిస్తున్నారు. అపాయకరమైన ప్రయత్నం ఇది. నా భారత జాతీయ సుస్థితి కోసం తెనుగువాణ్ణిగా నేనిది దృఢంగా గర్విస్తున్నాను. మళ్లీ చెబుతున్నాను. **మొదట మనం ఆంధ్రులం. వెంటనే మనం భారతీయులం అని స్ఫురిస్తుందెవరికైనా. ఆంధ్రభాష, మన మాతృభాష కనక- మనం ఆంధ్రజాతిలో పుట్టాం. కనక- ఆంధ్రదేశం మన కాణాచి కనక- మొదట మనం ఆంధ్రులం అని చెప్పుకోవాలి.**

మన ఆంధ్రదేశం భరతఖండంలో వొక భాగం కనక, వెంటనే భారతీయత మనకు సహజంగానే సిద్ధిస్తోంది. ఇలా కాక మొదట మనం భారతీయులం అయితే? మనం ఆంధ్రులమే అన్న స్ఫురణ యెలా కలుగుతుంది? మనల్ని గుజరాతీలం అని యెందుకు అనుకోకూడదు యెవరైనా? తమిళులం అని యెందుకనుకోగూడదు? మరొకళ్లమనిన్నీ యెందుకనుకోగూడదు; మొదట మనం ఆంధ్రులం అనుకుంటే భారతీయులం కాక, ఆఫ్రికన్లమవుతామా? అమెరికన్లమవుతామా? కనుక మనకు భారతీయత మొదటిదనడం అవివేకం"

-కీ.శే. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి కథ 'అనుభవాలూ- జ్ఞాపకాలూను' నుండి. (భాషా రాష్ట్రాలూ, హద్దులు ఏర్పడని రోజుల్లో వ్రాసినది. ఇందులో ఆంధ్రులం అంటే తెలుగువాళ్ళం అనీ, ఆంధ్రభాష అంటే తెలుగు అనీ గ్రహించాలి)

**('అమ్మనుడి' సంచికకు కృతజ్ఞతలు)**



# భూమి గుండ్రంగా ఉందనడానికి నిదర్శనం!

కొంతకాలం క్రితం కథలూ, కథనమూ రాజ్యమేలాయ్. దర్శకులు మేటి దర్శకులనిపించుకున్నారు. కానీ యిప్పుడు చిత్ర విజయాన్ని హీరోలకు ఆపాదిస్తున్నారు. హీరోలిచ్చిన కాల్షీట్లు అభీష్టాలు బట్టి చిత్రాలు నిర్మిస్తున్నారు. హీరోలు వెలిగి పోతున్నారు. నిర్మాతలు గృహోన్ముఖులవుతున్నారు.

'బాహుబలి' చిత్రం ఈ విధానాన్ని మార్చివేసింది. చక్కని కథ, చిత్రీకరణ చేయగలిగిన దర్శకుడుంటే 'బాహుబలి' వంటి చిత్రం రాగలదనిపించింది. జెమినీ 'చంద్రలేఖ' చిత్రం తరువాత ఇంతటి ఘనవిజయం చేసిన చిత్రం 'బాహుబలి'. బహు కథా బలీయ చిత్రాలకు 'బాహుబలి' రాజబాట వేసింది. ఇలాటి కథా కదనబలం గల చిత్రాలు వస్తే తెలుగు చలనచిత్ర పరిశ్రమకు మంచి రోజులు వస్తాయ్. హీరోలేలిన చిత్రసీమను కథలు ఏలుతున్నాయ్! ఓ సి హెచ్. నారాయణ రావు, రఘురామయ్య, అమరనాథ్, నాగేశ్వరరావు, కాంతారావు, ఎన్టీరామారావు, కృష్ణ, కృష్ణంరాజు, శోభన్‌బాబు మేటి హీరోలుగా కథాచిత్రంగా తెలుగు సినిమా రంగాన్ని ఏలారు.

అలా నాయక (హీరో)ంగా సినిమా ఏలుబడికి వచ్చింది. కొన్ని చిత్రాలు హరనాథ్‌రాజు, చంద్రమోహన్ ప్రభృతులు సినిమా నాయకాగ్రణ్యులుగా చిత్రరంగాన్ని తమ ఏలుబడికి తెచ్చుకున్నారు.

ఇప్పుడీ చిత్రంలోగల వారి వారసులు, కొంగొత్త నాయకులూ, సినిమా రంగాన్ని శ్రీరంగరంగధామునిగా పాలిస్తున్నారనడానికి ఈ పై చిత్రం కొంత సాక్షీభూతమవుతుంది. హీరోలుగా పెరిగినకొద్దీ చిత్రాలూ పెరుగుతున్నాయ్; భారీ చిత్రాలు వస్తున్నాయ్.

ఇందుకు సాక్ష్యం ప్రభాస్ నటించిన 'బాహుబలి' చిత్రమే సాక్ష్యం. జెమినీవారి 'చంద్రలేఖ' తరువాత ఇంత భారీ చిత్రం రాలేదని అందరూ అంటున్నది అక్షరాల నిజం.



# శ్రీ భగవద్గీతా మకరందం!

శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారు



**106**

## పదునెనిమిదవ అధ్యాయము - మోక్ష సన్న్యాస విభాగయోగము

'బలమ్' - ఇచట 'బలమ్' అని చెప్పబడిన దానియర్థము దైవబలము, పరమార్థబలమని కాదు. అసురబలము, పశుబలము, కామక్రోధాదులబలము అనియే! లేక తాను బలవంతుడనను అభిమానమనియు చెప్పవచ్చును. వీనిని త్యజించివేయవలెను. సత్కార్యముల కుపయోగించు బలము ఉత్తమమైనది, కాని దుష్కార్యముల కుపయోగించునది కాదు. మొండిపట్టుదలతో చూపబడు బలము త్యాజ్యమేయగును. కావున వానిని వదలి దైవబలముచే సంపాదించవలెను

'కామం క్రోధమ్'- ఈ రెండును గీతలో చాలాచోట్ల అన్నదమ్ములవలె కలసి వచ్చుచున్నవి. ఒకదానికొకటి విడిచివచ్చినచోట్లు గీతలో చాలా అరుదుగా నుండును ఏలయనగా, క్రోధమునకు పుట్టిల్లు కామము (కామాత్క్రోధోఽ భిజాయతే). ఆ కామక్రోధముల రెండింటిని సమూలముగా ఛేదించివేయవలెను.

'పరిగ్రహమ్'- పరిగ్రహమనగా ఇతరులనుండి వస్తువులను స్వీకరించుట ఈ దేహపోషణకు అవసరమైన భిక్షాదులు తప్ప తదితరములను సాధకుడు ఒరుల నుండి గ్రహింపరాదు. అట్లు గ్రహించుటయే ఆయా వస్తువును గూర్చిన ఆశాదులచే చిత్తమునకు నిక్షేపము గలుగుటయు, ఇతరుల కర్మ తనకు తగుల్కొనుటయు, భోగసామగ్రిచే సాధన చెడుటయు సంభవించును. కావున పరిగ్రహమునకు వదలివేయవలెను. అహంకారాది దుర్గుణములలో 'పరిగ్రహము'నున్న చేర్చబడుటబట్టి అదియు తక్కినవానివలె ప్రమాదకరమనియు, అనుపాదేయమనియు స్పష్టమగు చున్నది.

'విముచ్య'- అని చెప్పుట వలన పైన దెల్పిన అహంకారాది దుర్గుణము లన్నిటిని సంపూర్ణముగా విడనాడవలెనని బోధించినట్లైనది.

'బ్రహ్మభూయాయ కల్పతే'- ఈ చెప్పబడిన సాధనయందారితేరిన వారు వారెవరైనను సరియే బ్రహ్మప్రాప్తికి, మోక్షమునకు అర్హులేయగుదురు. వారు తప్పక బ్రహ్మానుభూతిని బడయగలరు. కాబట్టి ముముక్షువులు ఆ బోధలన్నిటిని చక్కగా కార్యాన్విత మొనర్చి బ్రహ్మ ప్రాప్తి నొందవలయును.

ఈ మూడు శ్లోకములను గీతాసారమగుటవలనను, అతిముఖ్యములైనవి యగుట వలనను వీనిని ముముక్షువులు బాగుగా కంఠస్థము చేసి అర్థమును సదా మననము చేయుచు వానిని చక్కగా కార్యాన్వితమొనర్చి (మోక్షప్రాప్తి నొందుట ద్వారా) కృతార్థులు కావలయును. వీనియందు కొన్ని గ్రహించవలసిన గుణములు, కొన్ని త్యజించవలసిన గుణములుకూడ చెప్పబడినవి. అనగా ఔషధము, పథ్యము రెండును తెలుపబడినవి. రెండును సమకూడినపుడే భవరోగము కుదురును.

**54. బ్రహ్మభూతః ప్రసన్నాత్మా న శోచతి న కాంక్షతి**
**సమస్సర్వేషు భూతేషు మద్భక్తిం లభతె పరామ్.**

**వ్యాఖ్య :-** నిర్మలచిత్తుడే బ్రహ్మసాక్షాత్కారము నొందగలడు. మలినచిత్తుడు కాదు. కనుకనే 'ప్రసన్నాత్మా' అని చెప్పబడినది. ఈ శ్లోకమునందు బ్రహ్మ సాక్షాత్కారము నొందినవాడెట్లు ప్రవర్తించునో చక్కగ తెలుపబడినది. అట్టివాడు నిర్మలచిత్తుడై యుండి దేనిని గూర్చి దుఃఖింపక, దేనిని కోరక, సర్వభూతముల యెడల సమబుద్ధిగలిగి (భూతదయ గలవాడై) పరాశక్తియుతుడై వెలయుచుండును.

'న శోచతి న కాఙ్క్షతి' - దృశ్య ప్రపంచమంతయు తనయందే (స్వాత్మయందే) కల్పితమైయున్నదని యెఱింగినవాడుకాబట్టి అతడిక దేనిని వాంఛించును? దేనికొఱకు దుఃఖించును? ఈ సత్యమునే ఈ క్రింది ఈశావాస్యోపనిషన్మంత్రము తెలుపుచున్నది.

**యస్మిన్ సర్వాణి భూతాని ఆత్మైవాభూద్విజానతః**
**తత్ర కో మోహః కః శో ఏకత్వ మనుపశ్యతః** (ఈశావాస్యోపనిషత్)

'సమః సర్వేషు భూతేషు' - ఆత్మానుభూతి, బ్రహ్మానుభవము పొందినవానికి గుఱుతు సమస్త ప్రాణికోటియందు సమభావముగల్గి తనవలెనే వానిని జూచుట. జ్ఞానప్రాప్తికి సర్వభూతదయ చిహ్నమైయున్నది. అదిలేనిచో పూర్ణజ్ఞానము, ఆత్మానుభవము ఇంకను కలుగలేదనియే అర్థము. కనుకనే బ్రహ్మప్రాప్తినొందిన మహనీయుడు సర్వప్రాణులందును సమబుద్ధిగల్గి, సర్వభూతహితుడై వర్తించుచుండునని భగవానుడు సెలవిచ్చిరి.

'మద్భక్తిం లభతే పరామ్' - అట్టి బ్రహ్మజ్ఞాని నా యొక్క పరాభక్తిని పొందుచున్నాడని చెప్పుటవలన భక్తియొక్క పరాకాష్ఠకు, జ్ఞానమునకు భేదములేదని తెలియుచున్నది.

భక్తి రెండు విధములు - (1) సామాన్య భక్తి (2) పరాభక్తి - అని. ఇందు రెండవదియగు పరాభక్తి కేవలము జ్ఞాననిష్ఠతో సమానము.

'స్వస్వరూపానుసంధానం భక్తి రిత్యభిధీయతే' - అను శంకరుల వచనప్రకారము ఆత్మతత్త్వానుసంధానమే పరాభక్తి యొక్క లక్షణమగును. కావున పరాభక్తికి జ్ఞానమునకు భేదము లేదు. మఱియు జ్ఞానమును పొందినవారికి అపరిమితమగు భక్తి ఉండి యుండునను పరమసత్య మిచట వెల్లడియగుచున్నది. జ్ఞానికి ఆత్మదేవుని యెడల అనన్యభక్తి యుండును.

**55. భక్త్యా మామభిజానాతి యావాన్యశ్చాస్మితత్త్వతః**
**తతో మాం తత్త్వతో జ్ఞాత్వా విశతే తదన న్తరమ్.**

**వ్యాఖ్య :-** క్రిందటి శ్లోకమునందు జ్ఞానముచే భక్తి కలుగుచున్నదని చెప్పబడెను. ఈ శ్లోకము నందు భక్తిచే జ్ఞానముదయించుచున్నదని చెప్పబడుచున్నది. దీనినిబట్టి భక్తి జ్ఞానములు పరస్పర మొకదానికొకటి పరిపోషించుకొనుచున్నవని స్పష్టమగుచున్నది. భక్తి సర్వులకును సులభసాధ్యమగుటవలనను, భక్తిచే జ్ఞానముదయించుటవలనను గీతయందు దాదాపు ప్రతి అధ్యాయమందును భక్తిని గూర్చిన ప్రస్తావన చేయబడుచునే యున్నది. భక్తియను పుష్పమే జ్ఞానమగు ఫలముగ మారుచుండును.

'మామభిజానాతి' - 'జానాతి' అని చెప్పక 'అభిజానాతి' యని చెప్పుటవలన భక్తిచే మనుజుడు భగవంతుని లెస్సగా తెలిసికొనగల్గుచున్నాడని భావము.

'తత్త్వతః' - భగవంతుని అనేకులు అనేకవిధములుగ నెఱింగుచున్నారు కాని యథార్థముగ నెఱుంగువారు చాలా అరుదు. భక్తి చేతనో వారిని వాస్తవముగ తెలిసికొన గల్గుచున్నారు.

'విశతే తదనన్తరమ్' భగవత్స్వరూపమును, లేక ఆత్మస్వరూపమును, భక్తి ద్వారా యథార్థముగ తెలిసికొనిన పిమ్మట మనుజుడు ఆ స్వరూపమందు ప్రవేశించుచున్నాడు. అనగా లయించిపోవుచున్నాడు. అత్తఱి ఉప్పుకల్లు సముద్రమున లయించుచున్నట్లు అతడు బ్రహ్మమందు లయించి బ్రహ్మరూపుడుగనే శేషించుచున్నాడు.

**(జ్ఞాతుం ద్రష్టుం చ తత్త్వేన ప్రవేష్టుం చ పరన్తప) (11-54)**

దీనినిబట్టి భగవంతుడెట్టివాడో బాగుగ తెలిసికొనిన పిదపయే, వారియం దైక్యము సంభవించుగాని అంతకుముందు కాదు అని 'అనన్తరమ్' అను పదముచే భగవానుడు స్పష్టపఱచిరి. అట్టి యథార్థ భగవదాజ్ఞానమో భక్తివలననే సిద్ధించుచున్నది. దీనినిబట్టి రెండు ప్రధానములుగు అంశములు బోధపడుచున్నవి.

(1) జ్ఞానముచేతనే ముక్తి లభించును.

(2) ఆ జ్ఞానము భక్తిచేతనే లభించును - అని.

కాబట్టి మోక్షమునకై భగవద్భక్తి సర్వజీవులకును అత్యావశ్యకమని తేలుచున్నది.

*(తరువాయి వచ్చే సంచికలో)*

# ఆలోచనలోని ఏకాగ్రతయే సార్థకత!

కలకత్తాలో కల 'కలకత్తా మెడికల్ కాలేజి' దానిలోని కొందరు విద్యార్థులకు రెండవ సంవత్సరం నడుస్తూ ఉన్నది. శవాన్ని ముక్కలుగా కోసి పరీక్షించే తరగతి జరుగుతున్నది.

ఒక విద్యార్థి బయట నుంచి తరగతి గదిలోనికి తొంగి చూశాడు. 'మన డెమాన్‌స్ట్రేటర్ గారు, ప్రిన్సిపాల్ జనరల్ భాయ్ ఫోర్డు' అని తన భుజం ఎగురవేసుకుంటూ చెప్పాడు.

చిన్న అలలాంటి ఉత్సాహం ఆ తరగతి గదిలోనికి వ్యాపించింది. జనరల్ భాయ్‌ఫోర్డు మంచి గుణం కలవాడు. బాగా చదువుకున్నవాడు ఆయన రాగానే ఆశ్చర్యపోతున్న విద్యార్థులు ఆయన చుట్టూ చేరారు.

'అయ్యా! క్షమించండి! ఒక విద్యార్థి ఆత్రంగా అడిగాడు. 'ఇప్పుడు ఉన్నట్లుగా మీ విద్యార్థి దశలో శవపరీక్ష విసుగుపుట్టించే విధంగా ఉండేదా?' అని అడిగాడు.


'శవపరీక్షా అది నా అభిమానమైన క్లాసు... యథార్థాన్ని ఊహించు' అని గొణుగుతున్న స్వరాలలో మునిగిపోయింది.

జనరల్ భాయ్ ఫోర్డు యొక్క దృష్టి ఒక విద్యార్థి వైపు మళ్ళింది. అంత పెద్ద ధ్వనిలో కూడా అతడు మౌనంగా తన పని తాను చేసుకుపోతూ ఉన్నాడు.

బల్ల మీదున్న శస్త్రచికిత్సా మాన్యువల్‌ను అప్పుడప్పుడు చూస్తూ, పనిచేసుకు పోతూ ఉన్నాడు. అతడికి ఎదురుగా జనరల్ ఆగిపోయాడు. 'నీవు మంచి విద్యార్థివా?' అని అడిగాడు.

'సర్ క్షమించండి' అని డెమాన్ స్ట్రేటరు ప్రిన్సిపాల్ వైపు చూస్తూ అడుగులు వేశాడు. 'అతడిని గురించి అన్ని విషయాలు నేను చెబుతాను' అంటూ ఆ విద్యార్థిని గురించి పొగుడుతూ చెప్పాడు. దానితో జనరల్ భాయ్‌ఫోర్డు ఆ విద్యార్థితో అన్నాడు.





'బాబూ! మేము నీ నుండి ఎన్నో విషయాలు ఆశిస్తూ ఉన్నాము' అనగానే–

'ఏమి వింతయిన ప్రశంస' అని ఆ విద్యార్థి అనుకున్నాడు.

'దీనికి నేనేమి జవాబు చెప్పాలి' అని మనస్సులో అనుకున్నాడు.


ఆ విద్యార్థి ఆయన మాటల్ని వృథా చేయలేదు. ప్రసిద్ధి చెందిన వైద్యుడిగాను, విద్యావేత్తగాను స్వాతంత్ర్య పోరాట యోధుడిగాను సేవ చేశాడు. భారతీయ జాతీయ కాంగ్రెస్‌లో ప్రముఖమైన నాయకుడయ్యాడు. స్వతంత్ర భారతంలో బెంగాల్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యాడు. ఆయనే బి.సి. రాయ్.

1961లో భారత ప్రభుత్వం ఆయన్ను **భారతరత్నతో** సత్కరించింది.

ఆయనే 'బి.సి.రాయ్'గా మన్ననలు అందుకున్న బిధాన్ చంద్ర రాయ్.

(తెలుగు విద్యార్థికి కృతజ్ఞతలు)

# రవీంద్రుని నీతి సుధ



- **జీవితంలో వచ్చే ప్రతిరోజూ, క్రితం రోజుకన్నా కాస్తా కూస్తో ఎక్కువ విషయాన్ని నేర్పుతూ ఉండాలి.**
- **ఏదైనా అతిగా ఇవ్వటం కంటే గుర్తెరిగి ఇస్తే దానికి మరింత విలువ చేకూరుతుంది.**
- **విద్యార్థి విజ్ఞానాన్ని వెతుక్కుంటూ వెళ్ళాలి. కాని విజ్ఞానం విద్యార్థిని వెతుక్కుంటూ రాదు.**
- **సమస్త కర్మలకు లక్ష్యం ఆనందం.**
- **మనమెవరిని హీనులుగా, నీచులుగా చూస్తామో, వాళ్లే క్రమంగా మనల్ని హేయంగా, దీనంగా చేసేస్తారు.**
- **నేనీ జీవితాన్ని ఇంకా ప్రేమిస్తున్నాను. కనుక మృత్యువునీ అంతగా ప్రేమిస్తాను.**


**- రవీంద్రనాథ ఠాగూరు**

# హితోపదేశం

**'ఇంద్రియ జయస్య మూలా వినయః'** అనునది చాణక్య నీతి.

మనిషిలో ఇంద్రియాలు ఉన్నాయి. ఆ ఇంద్రియాలను తన స్వాధీనంలో ఉంచుకోవాలి. అలా ఉంచుకోని పక్షంలో అతడు చెలరేగిపోతాడు. మంచి చెడ్డల విచక్షణ కోల్పోతాడు. మంచి వంశంలో పుట్టిన వాళ్లు, బాగా చదువుకున్న వాళ్ళూ ఉన్నారు. వారు ధర్మంగా నడుచుకోవాలి. అలా కాకపోతే అహంకారం కలుగుతుంది. గర్వం పెరుగుతుంది. మనిషన్న వాడు అహంకారం, గర్వం పెంచుకోకూడదు. వీటిని తగ్గించుకోవాలి, లేదా పోగొట్టుకోవాలి. ఇలా చేయాలంటే వినయమూ, నమ్రతా ఉండాలి. ఇవి రెండూ ఉంటే ఇంద్రియాలను స్వాధీనం చేసుకోవచ్చు. ఇంద్రియాలను లొంగదీసుకుని స్వాధీనంలో ఉంచుకోవటం అంత సామాన్యమైన విషయం కాదు. అవి రెండూ, గుర్రాలకంటే బలమైనవి. చురుకైనవి. అందువల్ల ముందుగా మనిషి 'వినయం' అలవరచుకోవాలి.

# బ్రహ్మంగారి సూక్తి



**ఆ॥వె॥ ఎద్దు మొద్దులందునేమి భేదము లేదు**
**బుద్ధి గలుగువాడె పూరుషుండు**
**మనుజ పశువు కంటె మహిపశువే మేలు**
**కాళికాంబ! హంస! కాళికాంబ!**

**– పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారు**

వీరబ్రహ్మేంద్రస్వామి వారు కాలజ్ఞాన తత్త్వాలు చెప్పారు. వాటిల్లో ఆయన ఉన్న కాలం కంటే వచ్చే కాలంలో జరుగబోయే వింతల్ని, విడ్డూరాలను చెప్పి సమాజాన్ని తీర్చిదిద్దారు. ఆయన తత్త్వాలు చెప్పటం వరకే మనకు తెలుసు. కాని పద్యాలు కూడా చెప్పారు. అన్నీ వేమన కవిలాగా ఆటవెలదుల్లో ఉండటం విశేషం. వేమనయోగి పద్యాలలాగ సరళంగా, ప్రయోజనకరంగా ఉంటాయి. బ్రహ్మంగారు క్రీ.శ. 1608లో పుట్టి సజీవ సమాధిని కీ.శే. 1693లో పొందారు. ఆయన 'కాళికాంబ హంస కాళికాంబ' అనే మకుటంతో 700 పద్యాలు ఆటవెలదుల్లో రాశారు. వాటినన్నింటిని 'కాళికాంబా సప్తశతి' పేరుతో సాహిత్యాభిమానులకు అందించారు. పై పద్యం ఆ శతకంలోని 31వ పద్యం. 'జంతువుల్లో ఎద్దు ఉంది. మానవుల్లో మొద్దు ఉన్నాడు. ఈ రెంటికి ఏమి భేదము లేదు. బుద్ధి ఉన్నవాడే పురుషుడు. మనుజుడైన పశువు కంటే మహిలో అసలు పశువే మేలు' అన్నారు.

జి.వి. రావ్ పేజీ
(గోటేటి వేంకటేశ్వరరావు)

పవిత్రుడూ, సాహసోపేతుడూ అయిన వ్యక్తే ఘనకార్యాలను సాధించగలడు.
- స్వామి వివేకానంద



# దర్శక దిగ్గజం దాసరి అస్తమయం



దర్శకరత్న బిరుదుకు అన్నివిధాల అర్హుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, కథకుడు, రచయిత, నటుడు, నిర్మాత, పత్రికాధిపతి, సామాజిక ఉద్యమకారుడు, రాజకీయ నాయకుడైన దాసరి నారాయణరావు మృతి అందరిని దిగ్భ్రాంతులను చేసింది. ఎవరూ ఊహించలేనిది, ముఖ్యంగా సినీ పరిశ్రమకు.

తెలుగు సినిమాను కొత్త పుంతలు తొక్కిస్తూ తనదైన శైలిని ఏర్పరచుకున్న వారు దాసరి. అప్పటిలో కొత్తవారిని పరిచయం చేస్తూ ఎన్నో సినిమాలు చేసారు. అలాగే అగ్రనాయకులు ఎన్.టి.ఆర్, ఏ.ఎన్.ఆర్, కృష్ణ, శోభన్‌బాబు, కృష్ణంరాజులతో సినిమాలు చేస్తూ వారి సినీ జీవితాలను మలుపు తిప్పేలా రికార్డు తిరగరాసే సినిమాలు తీసిన ఘనుడు. అలాగే హీరోయిన్ ఓరియంటెడ్ సినిమాలు తీసి హీరోల సినిమాలకు పోటీగా విడుదలచేసి, గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు. దరిదాపుగా 44 ఏళ్లుగా సినిమా పరిశ్రమలో వుంటూ, ఎంతోమందికి సినీ జీవితాన్ని ప్రసాదించి పరిశ్రమకు పెద్ద దిక్కుగా సాగిన ధీశాలి. సినిమా రచయితగా ప్రవేశించి, తరువాత దర్శకుడిగా, నటుడిగా, నిర్మాతగా, పత్రికాధిపతిగా, రాజకీయ నాయకునిగా రాణించిన మేధావి. దర్శకుడే కేప్టెన్ ఆఫ్ ది షిప్' అని నిరూపించారు. అప్పటిలో ఆయన ఫోటోతోనే సినిమా పోస్టర్లు వుండేవి. సినిమా ముగింపుని ఎందుకలా చెయ్యవలసి వచ్చిందో ఆయన వ్యాఖ్యానిస్తూ తెరపై కనిపించి వివరించారు. తాతమనవడుతో ప్రారంభించి, స్వర్గం-నరకం, శివరంజని, గోరింటాకు, కటకటాల రుద్రయ్య, సర్దార్ పాపారాయుడు, ప్రేమాభిషేకం, ఓసేయ్ రాములమ్మ, నీడ ఇవి ఆయన తీసిన సినిమాలలో మచ్చుకు కొన్ని ఆణిముత్యాలు.

దర్శకుడిగా, ఆ కుర్చీకే కాకుండా ఆయన యొక్క పదునైన డైలాగులతో మాటలకు హర్షధ్వానాలు, చప్పట్లు అందుకున్న మాటల మాంత్రికుడు. చదువుకోడా నికి ఫీజు కట్టలేని పేదరికాన్నించి బయలుదేరిన ఆ బాటసారి, తానెదిగాక కొన్ని వందలమంది విద్యార్థులకు ఫీజులు కట్టే స్థాయి వరకు పయనించారు. దాసరిగారి జీవితంలో ఆయన జీవిత భాగస్వామి దాసరి పద్మగారిది ప్రత్యేకస్థానం. 2011లో ఆవిడ మరణం తరువాత ఆయన కొంచెం దిగులుపడ్డారు. నేను దర్శకుడిగా అందు కున్న కీర్తిప్రతిష్ఠలు రాజకీయంలో అందుకోలేకపోయారు. ఈ రాజకీయాలు నాకు ఒంటబట్టడంలేదు అని సన్నిహితులతో అంటూండేవారు. ఆయన దర్శకు లుగా, నాయికా నాయకులుగా పరిచయం చేసినవారందరూ గొప్పగా రాణించిన వారే.

రచయితగా 250 సినిమాలు, దర్శకుడిగా 150 సినిమాలు చేసిన ఘన చరిత్ర దాసరిదే. ఆయనకు వచ్చిన అవార్డులు లెక్కలేనన్ని. అందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలవి వున్నాయి. అత్యధిక చిత్రాలకు దర్శకత్వం వహించి గిన్నిస్ రికార్డును స్వంతం చేసుకున్నారు. ఆయన మా పాలకొల్లు వారు. మావూరి వారు అంత తారాస్థాయికి ఎదగడం మాకు గర్వకారణం. అప్పటిలో ఆయన చెన్నైలో వుండేటప్పుడు ఎన్.టి.ఆర్ గారి ఇంటికి ఎదురుగా ఆయన ఇల్లు ఉండేది. మా సినీరమ తెలుగు, తమిళ పత్రికలకు ఇంటర్వ్యూల కోసం నాన్నగారితో నాలుగైదుసార్లు నేను ఆయన్ని కలిసాను. ఆయన పుట్టినరోజును పెద్ద పండుగలా జరిపేవారు. దాసరి పద్మగారు మా గోటేటి గ్రాఫిక్స్ ప్రారంభించినప్పుడు ప్రత్యేకంగా వచ్చి శుభాకాంక్షల నందించారు. మా నాన్నగారికి ఆయనతో మంచి సంబంధాలు, గౌరవ మర్యాదలు వుండేవి. ఆ గొప్ప మనిషి మరణం అందరితోపాటుగా మమ్మల్ని దిగ్భ్రాంతులను చేసింది. ఆయన అందుకున్న కీర్తిశిఖరాలను చూసి ఎంతగా ఉప్పొంగిపోయామో, ఆయన మరణం పట్ల అంతగా క్రుంగిపోయాము.

ఎంతమంది దర్శకులొచ్చినా, ఆయనలా పేరు తెచ్చుకోవడం కష్టం. ఆయనకు ఆయనే సరి. అదే దాసరి ప్రత్యేకత.

* * *

# మారుతీరావుగారి విలువైన పోస్ట్ చదవని వారికోసం

**(ఆయన ఫేస్‌బుక్ పేజీలోనిది)**

పురాణాల్లో శక్తి లేకపోతే కాలగర్భంలో కలసిపోతాయి. కానీ వాటికి కొత్త వికారాలను జత చేసి "వైజ్ఞానిక వ్యభిచారం" చెయ్యడం ఈనాడు మేధావులని పించుకునేవారి వ్యసనం. పాపులారిటీకి దొంగ తోవ.

ప్రముఖ సుప్రీం కోర్టు న్యాయవాది శాంతి భూషణ్‌గారు ఉత్తరప్రదేశ్‌లో రోమియోల కార్యకలాపాలను అదుపులోకి తెచ్చే 'వ్యతిరేక ఉద్యమాన్ని' విమర్శిస్తూ "రోమియోకి ఒకరే ప్రియురాలు. మరి శ్రీకృష్ణుడికి వేల మంది ప్రియురాళ్లు. ఈ ఉద్యమాన్ని 'శ్రీకృష్ణ వ్యతిరేక ఉద్యమం' అని పిలిచే దమ్ము యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వానికి ఉందా?" అన్నారు. 21వ శతాబ్దపు తెలివితేటలు వికటించినప్పుడు వచ్చే వికారమిది. ఈ మధ్య ఈ తెలివితేటలు చాలా మంది 'అధునిక రచయిత'లలో మరీ వికటిస్తున్నాయి..

ముందు ముందు రాముడు అరణ్యాలలో ఉంటూ ప్రతీరోజూ వరస తప్పకుండా ఏ బ్లేడుతో గెడ్డం గీసుకున్నాడు? ఎలా క్షవరం చేసుకున్నాడు. అలా కడిగిన



ముత్యంలా కనిపించడానికి ఎవరు అతని బట్టలు, ఏ సబ్బుతో రోజూ ఉతికి పెట్టారు. సీతమ్మవాడిన శానిటరీ టవల్స్ ఏ కంపెనీవయివుంటాయి? వంటి విలక్షణ మయిన వికారాలు రావచ్చు. ఇలాంటి రచనలు లోగడ చాలా మంది లబ్ధప్రతిష్టులు చేశారు. "ఆ నాటకాలన్నీ బుద్ధిలేక రాశాను" అన్నారు చలంగారు. మిగతా వారు అనలేదు. కానీ అనే పక్షానికి ఒరిగారు.

శ్రీకృష్ణుడు, భీష్ముడు, రాముడు... ఇలాంటి పాత్రలు ఒక సంస్కృతీ పరిణామంలో కొన్ని దేశాలలో కేవలం పాత్రలుకావు. 'వ్యవస్థ'లు (Institutions). దమ్ముంటే మరో 'శ్రీకృష్ణుడి'ని సృష్టించమనండి. ఆ పాత్రకి "శాంతి భూషణ్" అని పేరు పెట్టమనండి. శ్రీకృష్ణుడు ఈ జాతికి 'భగవద్గీత'ని ఇచ్చిన ఆచార్యుడు. ఆయన్ని వెక్కిరిస్తే ఏనుగు కుంభస్థలాన్ని కొట్టినట్టు. కొన్ని శతాబ్దాల రాపిడిలో నిగ్గు తేలిన పాత్రీకరణ అది. 'An evolved institution'. అవి కొన్ని శతాబ్దాల సంస్కృతి పెంచిన పూలతోటలు. మనసుంటే ఇన్ని నీళ్లు పోయండి. మనసు లేకపోతే మంట పెట్టకండి. విష వృక్షాల్ని పెంచకండి.

ఈ దేశంలో దిగంబర కవుల్లో ఒకాయన ఆశ్రమ స్వీకారం చేసి సన్యాసి అయ్యాడు. విప్లవ గీతాలతో జాతిని ఉత్తేజపరిచిన గాయకుడు గద్దర్ ఆధ్యాత్మికతవేపు మలుపు తిరిగారు. కాళీపట్నం రామారావు మేష్టారు తొంభైవ పడిలో రామాయణం, భాగవతం చదువుకుంటున్నారు. రావిశాస్త్రి గారు చివరిరోజుల్లో సద్గురు శివానంద మూర్తిగారిని దర్శించుకుని 'అయ్యో! వీరిని ముందుగా కలసి ఉంటే బాగుండేదే!" అని వాపోయారట. త్రిపురనేని గోపీచంద్, కొడవటిగంటి, జ్యేష్ఠ, శ్రీపతి వంటివారు తమ ఆలోచనాసరళిని మలుపుతిప్పారు. అది ఆక్షేపణీయం కాదు. విశ్వాసానికి ఆలస్యంగా వేసిన మారాకు. ఇది సామాజిక చైతన్యంలో పరిణామం. వెక్కిరించడం వెకిలితనం. తను నమ్మిందే సత్యమనే అర్థం లేని అహంకారం.

శతాబ్దాల రాపిడిలో ఒక వ్యవస్థలో చిరస్మరణీయ మైన పాత్రలుగా కాక 'వ్యవస్థ'లయిన పాత్రలను ఆధు నికమైన 'ఎంగిలి' తెలివితేటలకి 'రీ ఇంటర్‌ప్రెటేషన్' అని దొంగపేరు పెట్టిన పెద్దలు నాలిక కొరుక్కున్నారు. పురాణాల్లో శక్తిలేకపోతే కాలగర్భంలో కలసిపోతాయి. కాని వాటికి కొత్త వికారాలను జత చేసి "వైజ్ఞానిక వ్యభిచారం' చెయ్యడం ఈనాడు మేధావులనిపించు కునేవారి వ్యసనం. పాపులారిటీకి దొంగ తోవ.

* * *

# వేదాలు నాలుగు

వేదాలు ఎన్ని అనగానే నాలుగని అందరం చెప్పేస్తాం. కాని కొంతమందికి ఆ నాలుగు వేదాలు ఏవిటో తెలుసు, మరికొంతమందికి అందులోని ఉపశాఖలు తెలుసు కాని ఆ నాలుగు వేదాలు ఏవిటో కొంతవరకు విపులంగా మనం చూద్దాం. ఇవన్నీ అర్థం అవటం కష్టం. అందుకే భారతాన్ని పంచమ వేదం అంటారు. మన పెద్దలు ఏవైతే చెప్పారో వాటిని ఆచరించిన పురాణాలు, భారతం, రామాయణం, భాగవతం ఆ కథలు తెలుసుకున్నా, భగవద్గీతను అధ్యయనం చేసినా మన జీవితాలను మనం తీర్చిదిద్దుకోవచ్చు.

**1. ఋగ్వేదం:** దేవతల గుణగణాలు ఇందులో ప్రత్యేకం. అగ్నిదేవుడి ప్రార్థనతో ఈ వేదం ప్రారంభమవుతుంది. ఇందులో 1017 సూక్తా, 10,580 మంత్రాలు, 1,53,826 శబ్దాలు, 43,200 అక్షరాలు ఉన్నాయి. ఋగ్వేదంలో ఉండే మంత్రాలను రుక్కులు అని కూడా అంటారు. ఇవి ఛందోబద్ధాలు.

**2. యజుర్వేదం:** ఇది యజ్ఞయాగాదులు గురించి వివరిస్తుంది. ఇందులో రెండు శాఖలు ఉన్నాయి. అవి 1. శుక్ల యజుర్వేదం (యాజ్ఞ వల్క్య మహర్షి). ఇందులో 1975 పద్యగద్యాలున్నాయి. 2. యజుర్వేదం (తైత్తరీయ మహర్షి). ఇందులో 2198 మంత్రాలు, 19,200 పదాలు ఉన్నాయి.

**3. సామవేదం:** ఇది అతి చిన్నది. సమం అంటె గ్రామం. ఇందులో మంత్రాలు 1875 ఉన్నాయి. వీటిలో 1504 ఋగ్వేద మంత్రాలే. 99 మాత్రమే కొత్తవి. 272 పునరుక్తాలు. భారతీయ సంగీత శాస్త్రానికి సామవేదమే మూలం. ఇది శాంతి వేదం.

**4. అధర్వణ వేదం:** లౌకిక విషయాలను ఇది వర్ణిస్తుంది. 5977 మంత్రాలు ఉన్నాయి. అనేక చికిత్సావిధానాలు ఉన్నాయి. మూలికా చికిత్స కూడా ఇందులో వర్ణించి ఉంది. రాజ్యం, రాజ్యాంగం, రాజకీయ వ్యవస్థల గురించి వివరంగా వర్ణనలు ఉన్నాయి. దీనినే బ్రహ్మ వేదమని కూడా అంటారు. రాజ్యం, రాజకీయాల గురించి వివరించినందుకు క్షత్ర వేదమని, చికిత్సల గురించి వివరిస్తుంది కాబట్టి భిషగ్వేదమని కూడా పిలుస్తారు.

వేదాలను అర్థం చేసుకోవడం సామాన్యులకు ఒకింత కష్టమే. అందుకే వీటిని చదివి అర్థం చేసుకోవడానికి మహర్షులు ఒక నిర్దిష్ట పద్ధతిని ఏర్పరిచారు. దీని ప్రకారమే ఆరు వేదాంగాలు, నాలుగు ఉపవేదాలు ఉన్నాయి.

**వేదాంగాలు 6:** శిక్ష, వ్యాకరణం, నిఘంటు, ఛందస్సు, జ్యోతిషం, కల్పం.

**ఉపవేదాలు 4:** గాంధర్వ వేదం, ఆయుర్వేదం, ధనుర్వేదం, అర్థవేదం.

అథర్వణ వేదమే ఈ నాలుగు ఉప వేదాలకు మూలమని భావిస్తారు.

వేదార్థం తెలుసుకోవాలంటే ముందుగా వేదాంగాలు నేర్చుకోవాలి.ఒక వేదం పూర్తిగా తెలుసుకోవడానికి మన జీవితం సరిపోదు. సామాన్యులు వేదాలు నేర్చుకుని ఉచ్ఛారణ చేయడం అందరికి (బ్రహ్మీ ముహూర్తంలో లేవడం శాఖాహార భోజనం నియమాలు నిష్ఠలు గురుసేవ కఠోర బ్రహ్మచర్యం ఓపికగా గాయత్రి జపం త్యాగం) కష్ట వ్యవహారమని కొందరే ఈపని ఖచ్చితంగా చేయాలని నిర్దేశించారు పెద్దలు. ఒకవేళ ఈ నియమాలు పాటించగలిగితే మనందరం అర్హులమే. అలా వేదాన్ని తెలుసుకోలేని వారికోసం భారతం పంచమవేదం రామాయణం భగవద్గీత పురాణా లను చదివి వేదసారాన్ని తెలుసుకోవచ్చు. ఈ వేదాలను ఎవ్వరూ రాయలేదు అం దుకే వీటిని అపౌరుషేయాలు అంటారు. అంటే పురుషులు ఎవ్వరూ రాసినవి కాదు.



# GOTETI GRAPHICS

**FOR COMPLETE PRINTING SOLUTIONS**

- **Offset Printing**
- **Desk Top Publishing**
- **Prepress**
- **Postpress**

64 (16), Thambiah Road, West Mambalam,
Chennai - 600 033. INDIA **Tel : 2474 2091, 2371 6322**
**E : gotetigraphics@gmail.com**

Date of Publication - 3rd of every month
PRAMUKHANDHRA
June 2017

REGN. No. TN/CC(S)DN/177/15-17
Licensed to Post without Prepayment. WPP No. TN/PMG(CCR)WPP-656/15-17
Registered with Registrar of Newspapers for India RNI No. 67369/97

